
4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు



అణగారిన వర్గాల అభ్యున్నతితోనే సమాజంలో మార్పు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 29 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 86/ పేజీలు : 8 / వెల : రూ.5/-



### పహల్గాం దాడి..
### ప్రధాని మోదీతో రాజ్‌నాథ్
# కీలక భేటీ

ప్రధాని మోదీతో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. పహల్గాంలో భద్రతా చర్యలను వివరించారు.

**ఢిల్లీ:** పహల్గాం దాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు న్యూఢిల్లీ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. పహల్గాం దాడి నేపథ్యంలో భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్‌తో రాజ్‌నాథ్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలను రక్షణమంత్రి నేడు ప్రధానికి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు.

**మధ్యాహ్నం మరో కీలక భేటీ..** మరోవైపు, రక్షణ వ్యవహారాలపై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కూడా సోమవారం భేటీ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. పార్లమెంట్ హౌస్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ భేటీ జరగనున్నట్లు అధికారిక వర్గాల సమాచారం.

**పాక్‌కు తుర్కియే సైనిక విమానాలు..** ఇదిలాఉండగా.. పహల్గాం దాడితో సరిహద్దుల్లో అలజడి వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా తుర్కియేకు ..2వ పేజీలో




### వెలుగుబాట పట్టిన
## ప్రజారాజధాని

స్వయం సమృద్ధి ప్రాజెక్టయిన ప్రజారాజధాని అమరావతి ఐదేళ్ల గ్రహణం నుంచి బయటపడి మళ్లీ వెలుగుబాట పట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.


**అమరావతి:** స్వయం సమృద్ధి ప్రాజెక్టయిన ప్రజారాజధాని అమరావతి ఐదేళ్ల గ్రహణం నుంచి బయటపడి మళ్లీ వెలుగుబాట పట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గ్రహణం ఎంతో కాలం ఉండదన్నారు. పునర్నిర్మాణానికి సిద్ధం అవుతున్న అమరావతి అంటూ ఎక్స్‌లో అరనిమిషం నిడివిగల ఓ వీడియోను పోస్టు చేశారు. 2014-19 మధ్య రాజధానిలో పూర్తయిన హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ భవనాలు, ఉండవల్లి గుహలు, వెంకటపాలెంలో తితిదే సహకారంతో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, విట్, ఎస్ఆర్ఎం, అమృత లాంటి విద్యాసంస్థలు, సీడ్ యాక్సిస్ రోడ్డు, రాజధాని మీదుగా వెళ్లే విజయవాడ పశ్చిమ బైపాస్, కృష్ణా నది మీద కట్టిన వంతెన, అసంపూర్తిగా మిగిలిన నిర్మాణాలు తదితరాల్ని వీడియోలో చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన జంగిల్ క్లియరెన్స్‌నూ ప్రస్తావించారు.

### ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి...
# చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ విభజన చట్టంలో పార్లమెంటు ద్వారా సవరణ చేసేందుకు అవకాశం ఉందేమో పరిశీలించి, చేయిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు ముగిసింది కాబట్టి ఇబ్బంది ఉండకపోవచ్చు

- విభజన చట్టంలో సవరణకు అవకాశం ఉందేమో పరిశీలిద్దాం
- ఈ అంశాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళతా
- రిటర్నబుల్ ప్లాట్లకు రుణమిచ్చేలా బ్యాంకులతో మాట్లాడతా
- అమరావతి ప్రస్థానాన్ని వివరిస్తూ మ్యూజియం ఏర్పాటు
- రాజధాని రైతులు, మహిళలకు చంద్రబాబు హామీ
- పునఃప్రారంభోత్సవానికి కుటుంబాలతో కలిసి రావాల్సిందిగా ఆహ్వానం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ విభజన చట్టంలో పార్లమెంటు ద్వారా సవరణ చేసేందుకు అవకాశం ఉందేమో పరిశీలించి, చేయిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళతానని రాజధాని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలకు పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని విభజన చట్టంలో పేర్కొన్నారని, ఇప్పుడు ఆ గడువు ముగిసింది కాబట్టి.. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేందుకు ఇబ్బంది ఉండకపోవచ్చని ఆయన పేర్కొన్నారు. రాజధాని అమరావతి పనుల్ని ప్రధాని మోదీ మే 2న పునఃప్రారంభించనున్న నేపథ్యంలో చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం రాజధాని రైతులు, మహిళలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజధాని పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజధాని రైతులంతా కుటుంబ సభ్యులతో రావాలని సీఎం ఆహ్వానించారు. ఆ సందర్భంగా రాజధాని రైతులు తమ ఆకాంక్షల్ని ఆయన ముందుంచారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందీ లేకుండా.. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం ప్రకటించేలా చేయాలని రైతులు కోరారు. ఎన్డీయేలో తెదేపా కీలక భాగస్వామిగా ఉన్నందున చంద్రబాబు చెబితే ప్రధాని మోదీ వింటారని వారు పేర్కొన్నారు. దానిపై చంద్రబాబు స్పందిస్తూ... 'అది మన పరిధిలోని అంశం కాదు. మనం డిమాండ్ చేయకూడదు. సామరస్యంగా అన్నీ సాధించుకుందాం' అని పేర్కొన్నారు. మే రెండో తేదీ రాష్ట్ర చరిత్రలో మైలురాయి కాబోతోందని.. రాజధాని నిర్మాణంలో ఇదో కీలక ముందడుగు అవుతుందని ఆయన తెలిపారు. రైతుల త్యాగం వల్లే అంతర్జాతీయ స్థాయి రాజధాని నగరాన్ని నిర్మించుకుంటున్నామని.. వారి మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని సీఎం కొనియాడారు. ఈ సందర్భంగా రైతులు, మహిళలతో ఆయన ముచ్చటించి... వారి సందేహాలు నివృత్తి చేశారు. రైతులకిచ్చిన రిటర్నబుల్ ప్లాట్లకు బ్యాంకులు రుణాలివ్వడం లేదని పలువురు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను సత్వరం పరిష్కరిస్తామని, రుణాలిప్పించేలా బ్యాంకులతో మాట్లాడతానని ఆయన హామీ ..2వ పేజీలో

### తెలియదు.. గుర్తు లేదు...
# సంబంధం లేదు..

## కాదంబరీ జెత్వానీ ఎవరో తెలియదు..
## ఆ కేసుతో నాకెలాంటి సంబంధమూ లేదు

- సీఐడీ ప్రశ్నలకు దాటవేసే ధోరణిలో పీఎస్ఆర్ ఆంజనేయులు సమాధానాలు
- కానూరు సీఐడీ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు

**అమరావతి :** 'కాదంబరీ జెత్వానీ ఎవరో నాకు తెలీదు. ఈ కేసుతో నాకెలాంటి సంబంధమూ లేదు' అంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు.. సీఐడీ అధికారులకు చెప్పారు. 'నిఘా విభాగాధిపతి పనిచేసిన సమయంలో విధుల రీత్యా అనేక సందర్భాల్లో అనేక విషయాలపై కింది స్థాయి అధికారులతో మాట్లాడి ఉండొచ్చు. అంతమాత్రాన ప్రతిదీ నాకే ఆపాదించటమేంటి' అంటూ ఎదురు ప్రశ్నించారు. జెత్వానీ కేసులో అరెస్టై జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న పీఎస్ఆర్‌ను సీఐడీ సోమవారం కస్టడీలోకి తీసుకుంది. విజయవాడలోని జిల్లా జైలు నుంచి తులసీనగర్‌లోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఆయన్ను 6 గంటలపాటు 80కు పైగా ప్రశ్నలు అడిగారు. వాటిలో ఏ ఒక్కదానికీ పీఎస్ఆర్ ఆంజనేయులు సూటిగా సమాధానం చెప్పలేదు. అన్నింటికీ దాటవేత ధోరణిలో, తప్పించుకునే రీతిలో జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు వారి వద్దనున్న ఆధారాల్ని చూపించి ప్రశ్నించటంతో వాటికి సంబంధం లేని విధంగా సమాధానాలిచ్చారు. సీఐడీ అధికారులు మధ్యాహ్నం భోజనం పెట్టినా పీఎస్ఆర్ తినలేదు. 'మీరిచ్చిన ఆహారం తినను. నాకు అవసరం లేదు' అని ..2వ పేజీలో



'కాదంబరీ జెత్వానీ ఎవరో నాకు తెలీదు. ఈ కేసుతో నాకెలాంటి సంబంధమూ లేదు' అంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు.. సీఐడీ అధికారులకు చెప్పారు.


### విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా
# తీర్చిదిద్దుతాం

## అమరావతి అందరిదని.. రాష్ట్రానికి ఆత్మ వంటిది

- రాజధాని పునఃనిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి లభించింది
- తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాజధాని పునఃనిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి లభించింది
- సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక
- అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం
- రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో

**అమరావతి:** అమరావతి అందరిదని.. రాష్ట్రానికి ఆత్మ వంటిదని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాజధాని పునఃనిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి లభించిందన్నారు. సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదని చెప్పారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజధానిలో రైతులను




సూర్య



# ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

**(మొదటిపేజి తరువాయి)** ఇచ్చారు. రాజధానివాసులకు అందగా ఉండేందుకు, భరోసా కల్పించేందుకే తానూ అమరావతిలో ఇల్లు కట్టుకుంటున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రితో తమ చర్చల సారాంశాన్ని అనంతరం రాజధాని రైతులు విలేకర్లకు వెల్లడించారు.

**అదనపు భూసమీకరణతో ధరలు పడిపోతాయనేది అపోహే..** రాజధానికి ఆనుకొని ఉన్న గ్రామాల్లో అదనంగా తలపెట్టిన భూసమీకరణ గురించి రైతులు ప్రస్తావించగా.. హైదరాబాద్ మహానగరంలా అమరావతి అభివృద్ధి చెందాలంటే విశాలంగా ఉండటం ఎంతైనా అవసరమని చంద్రబాబు అన్నారు. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనేది అపోహలు మాత్రమేనని... వాటిని నమ్మొద్దని సూచించారు. 'ఉమ్మడి రాష్ట్రంలో శంషాబాద్ విమానాశ్రయానికి భూసేకరణ చేసినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకని కొందరు ప్రశ్నించారు. అప్పుడు ముందుచూపుతో భూమి సేకరించబట్టే నేడు అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఆర్థిక కార్యకలాపాలు భారీగా పెరిగాయి. చుట్టుపక్కల భూముల విలువ పెరిగి రైతులకు మేలు జరిగింది' అని చంద్రబాబు వివరించారు. అమరావతిలో కూడా భవిష్యత్తులో



అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని.. దీనికి అనుగుణంగానే అదనంగా భూసమీకరణ చేస్తున్నట్టు వివరించారు.

**మీ అభీష్టానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం ఉండదు...** 'స్వచ్ఛందంగా భూములిచ్చిన మీ అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదు. రైతులకు నాకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కృష్ణా నదిపై మరో మూడు నాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని రైతులు కోరగా.. శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని చెప్పారు. మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా

## తీర్చిదిద్దుతాం: చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** భాగస్వాములను చేస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. "ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకొని వ్యతిరేక శక్తుల కుట్రలు తిప్పికొట్టాలి. త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం" అని చంద్రబాబు తెలిపారు.

### పహల్గాం దాడి.. ప్రధాని మోదీతో

## రాజ్‌నాథ్ కీలక భేటీ

**(మొదటిపేజి తరువాయి)** చెందిన పలు సీ-130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయ్యాయి. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

## కాళేశ్వరంపై ముందుకెలా?

**30న సీఎం వద్ద సమావేశం....నేడు ఎన్డీఎస్ఏ నివేదికపై ఉత్తమ్ ప్రజంటేషన్**

**కాళేశ్వరం బ్యారేజీలపై విజిలెన్స్, ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికలపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. విజిలెన్స్ నివేదిక ప్రకారం ఇంజినీర్లు, నిర్మాణ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంది.**

**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యారేజీలపై విజిలెన్స్, ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికలపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. విజిలెన్స్ నివేదిక ప్రకారం ఇంజినీర్లు, నిర్మాణ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరిన్ని పరీక్షలు చేయించి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలి. నిర్మాణ స్థలం ఖరారు, డిజైన్లు, నిర్మాణం, నాణ్యత తనిఖీ, నిర్వహణ... ఇలా అనేక అంశాల్లో లోపాలుండటంతో వాటన్నింటిని సవరించడంతో పాటు మేడిగడ్డలో ఏడో బ్లాకును పూర్తిగా తొలగించి మళ్లీ నిర్మించాలి. ఇవన్నీ ఎలా చేయాలి, ఏ పని ఎవరికి అప్పగించాలి, ఎప్పటి నుంచి ప్రారంభించాలనే దానిపై ఓ నిర్ణయానికి రావాల్సి ఉన్న నేపథ్యంలో ఈ నెల 30న సీఎం వద్ద ఉన్నతస్థాయి సమావేశం జరగనున్నట్లు తెలిసింది. మరోవైపు, మంగళవారం(29న) మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్డీఎస్ఏ నివేదికలోని ముఖ్యాంశాలపై మీడియాకు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో అంశాల వారీగా ఎక్కడెక్కడ లోపాలు జరిగాయి, నిర్మాణ సంస్థకు ఇంజినీర్లు ఎలా సహకరించారు, ఖజానాకు వాటిల్లిన నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వడంతోపాటు బాధ్యులైన ఇంజినీర్లపై చర్యలకు విజిలెన్స్ సిఫార్సు చేసింది. 17 మందిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టాలని, మిగిలినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. నిర్మాణ సంస్థ 'ఎల్ అండ్ టీ'పైనా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టడంతోపాటు మేడిగడ్డ ఏడో బ్లాకు పునరుద్ధరణకు అయ్యే వ్యయాన్ని రికవరీ చేయాలని సిఫార్సు చేసింది. నివేదిక వచ్చి నెల దాటినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దీనిపై సీఎం వద్ద జరిగే సమావేశంలో చర్చించే అవకాశముందని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా సురక్షితం కాదని ఎన్డీఎస్ఏ తన నివేదికలో పేర్కొంది. భవిష్యత్తులో ఈ బ్యారేజీలకు ఎదురయ్యే సవాళ్లనూ వివరించింది. ఈ సిఫార్సుల అమలు ప్రభుత్వానికి సవాలుగా మారనుంది. దీనిపై సీఎం నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి మంత్రివర్గం అభిప్రాయం కోరే అవకాశం ఉంది. మూడు బ్యారేజీల డిజైన్లను పునఃపరిశీలించడంతోపాటు జియో టెక్నికల్, హైడ్రలాజికల్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అంశాల్లో లోపాలను గుర్తించాలని, బ్యారేజీల భద్రత, పటిష్ఠతను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్డీఎస్ఏ తుది నివేదికలో పేర్కొంది. మళ్లీ పలు పరీక్షలు చేయాలనీ సూచించింది. ఈ నివేదికపై కార్యాచరణతో ముందుకెళ్తే తప్ప బ్యారేజీలను వినియోగంలోకి తేవడం సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తే ఇన్వెస్టిగేషన్, పునరుద్ధరణ పనులకు భారీగానే వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ గుత్తేదారుతో చేయించాలంటే విజిలెన్స్ నివేదిక అమలు ద్వారానే వీలవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### అణగారిన వర్గాల అభ్యున్నతితోనే

## సమాజంలో మార్పు

### అందుకే అప్పట్లో మావోయిస్టులతో చర్చలు

**సీఎం రేవంత్‌రెడ్డితో అనుభవాలను పంచుకున్న జానారెడ్డి, కేశవరావు**

**శాంతి చర్చలపై అధిష్ఠానం అభిప్రాయం కోరాలని నిర్ణయం**

**సమావేశంలో చర్చిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు జానారెడ్డి, కేశవరావు**

**వామపక్ష తీవ్రవాదాన్ని తమ ప్రభుత్వం సామాజిక సమస్యగానే పరిగణిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్ణయించింది. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్రానికి లేఖ రాసే కంటే ముందు తమ పార్టీ అధిష్ఠాన నిర్ణయం తెలుసుకోవాలని అభిప్రాయానికి వచ్చారు.**

**హైదరాబాద్:** వామపక్ష తీవ్రవాదాన్ని తమ ప్రభుత్వం సామాజిక సమస్యగానే పరిగణిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్ణయించింది. మావోయిస్టులతో



శాంతి చర్చలు జరపాలని కేంద్రానికి లేఖ రాసే కంటే ముందు తమ పార్టీ అధిష్ఠాన నిర్ణయం తెలుసుకోవాలని అభిప్రాయానికి వచ్చారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ఆధ్వర్యంలోని శాంతి చర్చల కమిటీ ఆదివారం సీఎంను కలిసి ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు జరుపుతున్న గాలింపును నిలిపివేసి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని కోరిన విషయం తెలిసిందే. గతంలో హోంమంత్రి హోదాలో మావోయిస్టులతో చర్చలు జరిపిన జానారెడ్డితోపాటు ఇతర మంత్రులతో చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం జానారెడ్డి ఇంట్లో సమావేశం నిర్వహించారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశవరావు హాజరయ్యారు. శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనలు, ఇందులో సాధ్యాసాధ్యాలు, తాము అనుసరించాల్సిన విధానం గురించి ముగ్గురూ దాదాపు గంటసేపు చర్చించారు. 2005లో జరిగిన శాంతి చర్చల్లో జానారెడ్డి, కేశవరావు ఇద్దరూ పాల్గొన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ శాంతిభద్రతల సమస్య కంటే సామాజిక సమస్యగానే పరిగణిస్తుందని, అణగారిన వర్గాల అభ్యున్నతితోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చని నమ్ముతుందని, అందుకే అప్పట్లో మావోయిస్టులను చర్చలకు పిలిచిందని వారు తెలిపారు. ఇదే సమయంలో ఏరూపంలో ఉన్నా హింసను సహించేది లేదన్నారు. 2005 నాటి శాంతి చర్చలు మంచి ఫలితాలు ఇచ్చాయని, అనేక ప్రాంతాల్లో హింస చాలావరకు తగ్గుముఖం పట్టిందని చెప్పారు. శాంతి కమిటీ చేసిన విజ్ఞప్తిపై తమ వంతు ప్రయత్నం చేయాలని సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. అంతకంటే ముందు ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అభిప్రాయం తెలుసుకోవాలని, ఈ మేరకు లేఖ రాయాలని నిర్ణయానికి వచ్చారు.

# తెలియదు.. గుర్తు లేదు... సంబంధం లేదు..

**(మొదటిపేజి తరువాయి)** చెప్పారు. విచారణ ముగిసిన అనంతరం ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించి అధికారులకు అప్పగించారు. మంగళవారం కూడా ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం దర్యాప్తు అధికారులు అడిగిన ప్రశ్నలు, వాటికి పీఎస్ఆర్ ఆంజనేయులు సమాధానాలివీ..

సీఎంవోకు ఎందుకు పిలిపించానో గుర్తులేదు

**సీఐడీ:** కాదంబరీ జెత్వానీ, వృద్ధులైన ఆమె తల్లిదండ్రులపై ఎవరి ఆదేశాల మేరకు అక్రమ కేసు బనాయించారు?

**పీఎస్ఆర్ ఆంజనేయులు:** ఆ కేసుతో నాకేంటి సంబంధం? నన్ను ఎందుకు అడుగుతున్నారు? ఎఫ్ఐఆర్ నేను దాఖలు చేయలేదు. అది నా పరిధి కాదు.

**సీఐడీ:** నాటి విజయవాడ సీపీ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్ గున్నిని సీఎంవోకు పిలిపించి ఈ కేసు గురించి మీరే ఆదేశించారట కదా! ఈ కేసు గురించి సీఎంవోలో మీకు ఎవరు చెప్పారు?

**పీఎస్ఆర్ ఆంజనేయులు:** నిఘా విభాగాధిపతిగా వివిధ అంశాలపై చర్చించేందుకు వారిని సీఎంవోకు పిలిపించి ఉండొచ్చు. చాలా రోజులైంది కనుక అవేవీ గుర్తులేవు.

**సీఐడీ:** కాదంబరీ జెత్వానీపై అక్రమ కేసు బనాయించడానికి ఫోర్జరీ పత్రాలు మీరే తయారు చేయించినట్లు మా దర్యాప్తులో తేలింది. బాధ్యతాయుతమైన అధికారిగా ఇలా నేరానికి పాల్పడటం సరైనదేనా?



**పీఎస్ఆర్ ఆంజనేయులు:** అసలు నాకు ఆ కేసుతోనే సంబంధం లేదని చెబుతుంటే.. ఫోర్జరీ పత్రాలంటూ నన్ను ఎందుకు ప్రశ్నిస్తున్నారు?

**సీఐడీ:** కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాకముందే మీరు, కాంతిరాణా తాతా ముంబయి పోలీసులతో సంప్రదింపుల్లో ఉన్నారు. ఫిర్యాదు అందక ముందే పోలీసు బృందాలు ముంబయి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేశారు. ఈ కుట్ర మీ ఆదేశాలతోనే జరిగిందా?

**పీఎస్ఆర్ ఆంజనేయులు:** అప్పట్లో ఏం జరిగినా నిబంధనల ప్రకారమే జరిగి ఉంటుంది. ఆ వ్యవహారంతో నాకెలాంటి సంబంధమూ లేదు.

**సీఐడీ:** మీకు ఏ సంబంధమూ లేకపోతే.. జెత్వానీని అరెస్టు చేయటానికి ముంబయికి వెళ్లిన విశాల్ గున్నికి మీ నుంచి పదేపదే ఎందుకు ఫోన్ కాల్స్ వెళ్లాయి? మీ ఆదేశాలతోనే ముంబయి వెళ్లినట్లు విశాల్ గున్ని కూడా చెప్పారు.

**పీఎస్ఆర్ ఆంజనేయులు:** నిఘా విభాగాధిపతిగా నేను ఏదైనా అంశంపై మాట్లాడి ఉండొచ్చు. అంతమాత్రాన ఆమె అరెస్టు కోసమే మాట్లాడానని మీరెలా చెబుతారు.

**సీఐడీ:** జెత్వానీని అరెస్టు చేసి తీసుకొచ్చాకే విజయవాడ డీసీపీ పోస్టు నుంచి రిలీవ్ చేస్తానని, విశాఖ రేంజ్ డీఐజీగా చేరేందుకు అనుమతిస్తానని విశాల్ గున్నిపై మీరు ఒత్తిడి తెచ్చారా?

**పీఎస్ఆర్ ఆంజనేయులు:** ఆ విషయంతో నాకెలాంటి సంబంధమూ లేదు. నేను అలాంటి ఒత్తిడేమీ తీసుకురాలేదు.

## అమెరికాకా.. వెయిట్ అండ్ సీ

**50-60% మంది విద్యార్థులది ఇదే యోచన**

**విదేశీ విద్య కన్సల్టెన్సీలు వెలవెల**

**ఆగస్టు, సెప్టెంబరు ఫాల్ సీజన్‌కు దరఖాస్తుల కరవు**

**ప్రాంగణ నియామకాల్లో కొలువులు దక్కినా.. మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) చేయడానికి అమెరికానే గమ్యస్థానం అని కలలు కన్న వేల మంది తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రణాళికలు మార్చుకుంటున్నారు.**

**హైదరాబాద్:** ప్రాంగణ నియామకాల్లో కొలువులు దక్కినా.. మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) చేయడానికి అమెరికానే గమ్యస్థానం అని కలలు కన్న వేల మంది తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రణాళికలు మార్చుకుంటున్నారు. అగ్రరాజ్యంలో పరిస్థితులు సానుకూలంగా లేవన్న నిర్ణయానికి వచ్చిన మన విద్యార్థులు.. తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఫలితంగా అమెరికాలో వచ్చే ఆగస్టు/సెప్టెంబరులో తరగతులు మొదలయ్యే ఫాల్ సీజన్‌కు వెళ్లే విద్యార్థుల సంఖ్య సగానికిపైగా తగ్గనుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ఉన్నతవిద్యకు విదేశాలకు వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నవారితో ఏటా మార్చి నుంచి కిటకిటలాడే కన్సల్టెన్సీ కార్యాలయాలు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. అమెరికాలో పార్ట్ టైమ్ ఉద్యోగాలు లభిస్తుండడం, చదువు పూర్తయ్యాక మూడేళ్లపాటు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) కింద ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉండడంతో అధిక శాతం మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఆ దేశానికే మొదటి ప్రాధాన్యమిస్తారు. అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓపెన్ డోర్ నివేదిక ప్రకారం 2023-24లో అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్‌దే ప్రథమ స్థానం. అక్కడ భారతీయ విద్యార్థులు 3.30 లక్షల మంది ఉండగా... వారిలో తెలుగు రాష్ట్రాల వారు 56 శాతం... అంటే 1.85 లక్షల మంది ఉన్నారు. ఆ ప్రకారం ఏడాదికి 40 వేల నుంచి 50 వేల మంది తెలుగు విద్యార్థులు అమెరికాకు వెళుతున్నారు. జనవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయడం... ఆ వెంటనే అక్రమ వలసదారుల వేట కొనసాగడంతో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థులు తాము కూడా పట్టుబడతామని భావించి ఎక్కడికక్కడే మానేశారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా అమెరికా వెళ్లాలనుకున్న వారు ఆగిపోతున్నారు. వర్సిటీలకు దరఖాస్తు చేసి... ప్రవేశానికి ఆమోదం లభించి ఐ-20 పత్రాన్ని అందుకున్నవారు సైతం వీసాకు దరఖాస్తు చేయడం లేదు.

**కన్సల్టెన్సీ సంస్థల వ్యాపారం ఢమాల్...** హైదరాబాద్‌లో దాదాపు 2 వేల విదేశీ విద్య కన్సల్టెన్సీ సంస్థలు ఉన్నాయని ఆ వర్గాలు చెబుతున్నాయి. వాటిల్లో పెద్దవి 100 వరకు ఉన్నాయి. విద్యార్థుల దరఖాస్తు ప్రాసెస్ చేసేందుకు ఇవి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తుంటాయి. అనేక కన్సల్టెన్సీలకు అమెరికాలోని వర్సిటీలతో ఒప్పందాలుంటాయి. ఆ వర్సిటీలు తమకు వచ్చే ఫీజులో కొంత శాతాన్ని కన్సల్టెన్సీలకు ఇస్తుంటాయి. విద్యార్థుల సంఖ్య తగ్గడంతో వారి ఆదాయాలు పడిపోనున్నాయి. ఇదేసమయంలో దేశంలో ఎంటెక్ లేదా ఎంబీఏ చేసే వారి సంఖ్య ఈసారి పెరగవచ్చని కళాశాలలు అంచనా వేస్తున్నాయి. 'మాకు వచ్చే దరఖాస్తుల సంఖ్య 25 శాతం తగ్గింది. ఈ సీజన్ వరకు ఆగుదాం... జనవరిలో వెళదాం అని విద్యార్థులు భావిస్తున్నారు' అని గ్లోబల్ ట్రీ కన్సల్టెన్సీ డైరెక్టర్ శుభకర్ చెప్పారు. తమ వద్ద నమోదు చేసుకున్న వారిలో 225 మంది జనవరి వరకు ఆగుతామని చెప్పారని తెలిపారు. యూకే, కెనడా తదితర దేశాలకు వెళ్లే విద్యార్థులు పెరగవచ్చన్నారు. 'గత ఏడాదే అమెరికాలో ఉద్యోగాలు తగ్గాయి. దానికితోడు ట్రంప్ రాకతో ఇబ్బందులు మొదలయ్యాయి. పరిస్థితులు చక్కబడే వరకు వేచిచూద్దామని విద్యార్థులు అనుకుంటున్నారు' అని ఐఎంఎఫ్ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధి సమతారాణి వివరించారు. ఈసారి ప్రాంగణ నియామకాలు సైతం తగ్గాయి. విదేశీ విద్యకు వెళ్లాలనుకున్న వారు సైతం ట్రంప్ రాకతో ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. ఏటా మా వర్సిటీ నుంచి 60-65 శాతం మంది విదేశీ విద్యకు వెళతారు. ఈసారి వారి సంఖ్య బాగా తగ్గింది.

**విజయ్‌కుమార్, మహీంద్ర విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ అధికారి**

గతంలో మా కళాశాల నుంచి 100-120 మంది ఎంఎస్ చేయడానికి విదేశాలకు వెళ్లేవారు. ఈసారి 30-40 మందికి మించడం లేదు. మంచి ప్యాకేజీతో ఉద్యోగం వస్తే ఇక్కడే ఉండాలన్న భావన విద్యార్థినుల్లో కనిపిస్తోంది. చిన్న కొలువు వచ్చినా చేద్దాం.. పని అనుభవం వస్తుంది.. తర్వాత విదేశీ విద్య వైపు చూద్దాం అని అనుకుంటున్నారు.

రవిప్రకాశ్‌రెడ్డి, నారాయణమ్మ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి

50-60 శాతం వరకు తగ్గుతారు

- నవీన్ యాతపు, కార్యదర్శి, కన్సార్షియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్, హైదరాబాద్ ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికాలో విద్యకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 50-60 శాతం తగ్గుతుందని భావిస్తున్నాం. ట్రంప్ తొలిసారి గెలిచిన 2017లో కూడా వివిధ చర్యలతో భయపెట్టారు. ఇప్పుడూ అదే చేస్తున్నారు. మొత్తానికి ఒక ఏడాదిపాటు ఈ ప్రభావం ఉంటుంది.

## ఆస్ట్రేలియా రండి.. చదువుకోండి

**ఉన్నతవిద్యతో పాటు ఉపాధి అవకాశాలు**

**ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో నైపుణ్యాలు నేర్పేలా బోధన**

**రెండున్నరేళ్ల పాటు 'పోస్ట్ స్టడీవర్క్' సదుపాయం**

**సౌత్ ఆస్ట్రేలియా ప్రీమియర్ పీటర్ మలినౌస్కస్**

**భారతీయ విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసించేందుకు.. ఉపాధి అవకాశాలు పొందేందుకు.. ఆస్ట్రేలియాకు రావాలని సౌత్ ఆస్ట్రేలియా ప్రీమియర్, ఎంపీ పీటర్ మలినౌస్కస్ పేర్కొన్నారు.**

**హైదరాబాద్:** భారతీయ విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసించేందుకు.. ఉపాధి అవకాశాలు పొందేందుకు.. ఆస్ట్రేలియాకు రావాలని సౌత్ ఆస్ట్రేలియా ప్రీమియర్, ఎంపీ పీటర్ మలినౌస్కస్ పేర్కొన్నారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ఆస్ట్రేలియాలో ఉన్నాయని, అమెరికాలో ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో విద్యార్థులు తమ దేశాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థి వీసాలపై ఎలాంటి ఆంక్షలు లేవని, పరిశోధన రంగాల్లోనూ భారతీయ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని గుర్తుచేశారు. ఆస్ట్రేలియాలో విద్యావకాశాలు, ఆర్థికాభివృద్ధి అంశాలను వివరించేందుకు దిల్లీ, ముంబయి, హైదరాబాద్‌లలో ఇటీవల పర్యటించిన ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. "భారతీయ విద్యార్థులు.. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు చెందినవారు ఇటీవల ఆస్ట్రేలియాలో చదివేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. మా దేశంలో విద్య, ఉపాధి అవకాశాలు చాలాఉన్నాయి. ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో నైపుణ్యాలు నేర్పేలా విశ్వవిద్యాలయాల్లో బోధన ఉంటుంది. చదువు పూర్తయిన వెంటనే విద్యార్థులు ఆస్ట్రేలియాలో పరిశోధన విద్య లేదా ఉపాధి అవకాశాలు పొందేందుకు వీలుగా రెండున్నరేళ్ల పాటు 'పోస్ట్ స్టడీవర్క్' సదుపాయాన్ని కల్పిస్తున్నాం" అని పీటర్ మలినౌస్కస్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన పలు వివరాలను వెల్లడించారు.

**రెండంచెల ప్రణాళికలు..** "తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నతవిద్య, ఉపాధి అవకాశాల కోసం వేలమంది విద్యార్థులు అమెరికాకు వెళ్తున్నారు. వారిలో చాలామంది ఆస్ట్రేలియాలో చదువుకునేలా రెండంచెల ప్రణాళికలు అమలుచేస్తున్నాం. విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు పెంచడం, ఫ్లిండర్స్, ఆడిలైడ్ వంటి వర్సిటీలు ఇక్కడి విశ్వవిద్యాలయాలతో విద్యాబోధన, పరిశోధనలపై ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటివి ఇందులో భాగం. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంతో కొద్దిరోజుల క్రితం హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, డిజిటల్ హెల్త్, బిజినెస్ ఎడ్యుకేషన్ విభాగాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. సంయుక్త పరిశోధన నిర్వహించనున్నాం. ఐటీ, ఏఐ, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువమంది విద్యార్థులకు అవకాశాలు కల్పించనున్నాం. 'పోస్ట్ స్టడీవర్క్' సదుపాయాన్ని బ్రిస్బేన్, సిడ్నీ, మెల్‌బోర్న్‌లలోని విశ్వవిద్యాలయాల్లో చదువు పూర్తిచేసినవారు ఉపయోగించుకునేందుకు వీలుంది.

**వారానికి 24 పనిగంటలు..** విదేశీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు మెరిట్ ఆధారిత ఉపకారవేతనాలను ఇవ్వనున్నాం. సెలవు రోజులు మినహాయించి వారానికి 24 గంటలపాటు పనిచేసేందుకు అవకాశాలివ్వనున్నాం. ఎంప్లాయిమెంట్ కనెక్ట్ పేరుతో వారిపేర్లను వేర్వేరు సంస్థలకు ఇవ్వనున్నాం. అంతేకాదు.. స్థానిక వ్యాపారసంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈవెంట్స్‌ను నిర్వహించనున్నాం. వీటిద్వారా విదేశీ విద్యార్థులు మా దేశంలోని నిబంధనల ప్రకారం సులువుగా ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ రంగాల్లోనే కాకుండా.. ఆర్ట్స్, సైన్స్, ఎకనమిక్స్, హ్యూమన్‌సైన్స్, హెల్త్‌సైన్స్ కోర్సుల్లోనూ తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నాం" అని పీటర్ మలినౌస్కస్ తెలిపారు.

### శ్రీరాముడు ప్రతిష్టించి శివ లింగానికి

# విశేష పూజలు



**మంత్రాలయం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని పాత ఊరిలో శ్రీరాముడి చేత ప్రతిష్టించిన రామలింగేశ్వరుడికి సోమవారం శుభదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకాలు సామూహిక సంకల్పాలు నిర్వహించారు. అనంతరం 108 బిల్వపత్రాలతో శివ అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అర్చకుడు వీరేశ్ స్వామి నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అన్నదానానికి విరాళం



**మహానంది ఏప్రిల్ 28 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తురాలు విరాళం అందజేశారు. సోమవారం నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన పోగుల లక్ష్మీదేవి నిత్య అన్నదానానికి రూ.లక్ష విరాళంగా ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి కి అందజేశారు. విరాళంగా అందజేసిన దాతను అభినందించి, శేషవస్త్రంతో సత్కరించి, బాండు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## చింతలపూడి సబ్ జైలును తనిఖీ చేసిన కె. రత్న ప్రసాద్

**చింతలపూడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్** ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. రత్న ప్రసాద్ సోమవారం చింతలపూడి సబ్ జైలు పర్యవేక్షించి నిందితుల



కేసు వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు ఆరోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు, జైలు ముద్దాయిలకు అందించే సహాయంపై ఆరాధిచారు. అందరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. వంటశాల స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార గార పర్యవేక్షణ అధికారి కృపానందం జైలు సిబ్బంది లేగ్లేడ్ క్లినిక్ న్యాయవాది టోకూరి వెంకటేష్,పి ఎల్ వి, టీవీఎస్ రాజు కోర్టు సూపర్డెంట్ పి జి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా...

# కొవ్వొత్తుల ప్రదర్శన

**సీతారామపురం ఏప్రిల్28 సూర్య న్యూస్** కాశ్మీర్లోని పహల్ గామ్ లో భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా సీతారామపురం కూటమి నాయకులు




బస్టాండ్ కూడలి వద్ద కోవొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు.పాకిస్థాన్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా అమాయకులైన పర్యాటకులను చంపడం మానవత్వానికి తీరని మచ్చని వారు పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణ యానికైనా భారతీయులుగా తామందారం కట్టుబడి ఉంటూ తమదైన మద్దతును తెలుపు తామన్నారు. ప్రభుత్వాలు తీసుకునే ఏ నిర్ణయానికైనా కూటమి నాయకులు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.టెర్రరిస్టు దాడిలో చనిపోయిన మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలోదళిత నాయకుడు కలివేల ఎలీషా కుమార్ ,టిడిపి నాయకులు వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, గాజులపల్లి చంద్ర రెడ్డి, నేలటూరి జాషువా,ఎడమ ప్రవీణ్, సింగాల నాగేష్ యాదవ్, పసుపులేటి వికాస్ బాబు, కరుణాకర్ రెడ్డి, పిడుగు రమేష్ మండల జనసేన నాయకుడు భోగినేని కాశి రత్తయ్య (గాంధీ) రిటైర్డ్ ఆర్మీ జవాన్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ లారీ ఓనర్లు యూనియన్ అసోసియేషన్

# సమస్య పరిష్కరించకపోతే తీవ్ర ఉధృత

**లారీ యూనియన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను తక్షణమే రాజీనామా చేయాలి**

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 28 సూర్య న్యూస్** కాకినాడ లారీ ఓనర్ల యూనియన్ అసోసియేషన్ సమస్య పరిష్కరించకపోతే తీవ్ర ఉధృతకు దారితీస్తుందని లారీ





యూనియన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను తక్షణమే రాజీనామా చేయాలని ఆ పదవి నుండి వైదొలగాలని లారీ యూనియన్ ప్రధాన డిమాండ్ కాకినాడ లారీ ఓనర్ల యూనియన్ అసోసియేషన్ అంటే ఆల్ ఇండియా లోనే తలమానికమైన అసోసియేషన్ గా గుర్తింపు పొందింది అలాంటి యూనియన్ ఈరోజు పోర్టులో కి వస్తే మీకు లోడ్ ఇవ్వము అని కరాగండిగా చెప్పే పరిస్థితి వచ్చింది. 100 లారీల లోడ్ అవుతున్న కాకినాడ చెందినటు వంటి లారీలు 10 కూడా లోడ్ అవ్వలేని పరిస్థితి ఈ పరిస్థితి కారణం లారీ యూనియన్ ప్రెసిడెంట్ వాళ్ళని అతను దాసరి శ్రీను తక్షణమే రాజీనామా చేయాలని లారీ ఓనర్ల యూనియన్ అసోసియేషన్ ప్రధానమైన డిమాండ్ ప్రస్తుత సిటీ టిడిపి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని లారీ ఓనర్ల తెలుపుతున్నారు.

# క్రమశిక్షణ గల విద్యార్థి ఉత్తమ పౌరుడి గా ఉన్నత శిఖరాలకు చేరుతారు

**ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి...ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**పులివెందుల ఏప్రిల్ 28సూర్య న్యూస్:** స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి అని విద్యార్థి దశ నుండే ఎవరైతే క్రమశిక్షణ కలిగి ఉంటారో ఆ విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో పేర్కొన్నారు. గత నెల రోజులుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాల కొరకు స్థానిక సత్రం బడిలో నిర్వహించిన ఉచిత కోచింగ్ కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలు గా గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థులు కూడా పోటీ పరీక్షల పట్ల, ఉన్నత చదువు అభ్యసించేందుకు ఆసక్తి పెంచేలా ఈ ఉచిత కోచింగ్ ఎంతగానో దోహదపడిందని , ఈ కార్యక్రమం చేపడుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ



బృందం సేవలు అభినందనీయమని అన్నారు. అలాగే స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్యం, పర్యావరణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. లింగాల మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ పాలీసెట్ లో విద్యార్థులు పొందే ర్యాంక్ వారి భవిష్యత్తు విజయాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అనంతరం మాక్ పాలీసెట్ (నమూనా పరీక్షల) లలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విజేతలైన బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సుందరేస్వర్, దుర్గా నాగేంద్ర నంది వర్ధన్ రెడ్డి, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సహాన్, శ్రావణి యామిని లకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, వెంకట నారాయణ, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, విజయానందన్ రెడ్డి,శివ గంగాధర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నిషియన్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** వచ్చే 4వ తేదిన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా



కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టెక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలలో 1172 మంది విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 11 గంటల నుంచే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లో అనుమతి ఇస్తారని నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలు, త్రాగు నీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన బెంచులు ఏర్పాటు చేయాలని డిఈఓను సూచించారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లు, పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ కళా వేదిక ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు

**జగ్గయ్యపేట ఏప్రిల్28 సూర్య న్యూస్ :** స్థానిక ఉక్కు కళావేదికలో శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పలు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.కొండూరు నాగేశ్వరరావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమాలలో తొలుత పహల్గంలో జరిగిన ఉగ్రదాడుల లో మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు.అనంతరం హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు నృత్య సంగీత నాట్య ప్రదర్శన, సంగీత కళాకారులు పాటల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర స్థాయి లో గుర్తింపు పొందిన సిరికొండ నరసింహరాజు, టీవియస్ఆర్ రామానుజం, తూమూలూరి.ప్రసాద్ బాబులను ఘనంగా దుశ్శాలువతో , మెమెంటోలతో సత్కరించారు నృత్య నాట్య ప్రదర్శన చేసిన విద్యార్థులను, తర్ఫీదు ఇచ్చిన గురువులు బుద్ధ శైలజా, వలివేటి భారతీదేవి,ఓగిరాల.రామకృష్ణను సత్కరించారు ఈ కార్యక్రమంలో టీవిఎస్ఆర్ రామానుజం, అబ్బాస్ అలీ, వడ్డేపల్లి శ్రీనివాస్, మీసాల బాబ్జి,అత్తలూరి వేంకటేశ్వర్లు, ఆకుల విజయ, స్వాతి కుమార్ ,కవులు బత్తుల బ్రహ్మయ్య,అద్దంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి పర్సాశ్రీనివాస్,కొండూరి వసంత లక్ష్మివ్యాఖ్యాతలుగావ్యవహరించారు. జగ్గయ్య పేట పట్టణ ప్రముఖులు ప్రజలు, కళాభిమానులు, మహిళలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీ రోహన్ డెంటల్ క్లినిక్ శ్రీరామ్ సంజయ్ కృష్ణ,లిటిల్ అంజిల్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,పేరూరి నరసింహారావు, కొండూరి దుర్గ, కొండూరి విశ్వనాధం ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించినట్లుగా నిర్వాహకులు తెలియజేశారు.





### బసవేశ్వర జయంతి ఊరేగింపు

# అనుమతి కోసం వినతి

**మంత్రాలయం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** మంత్రాలయం పట్టణ కేంద్రంలో ఈనెల 30న నిర్వహించే బసవేశ్వర జయంతి ఊరేగింపు అనుమతి కోసం, మంత్రాలయం వీరశైవ




సంఘం, జంగమహేశ్వర సంగం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణకి వినతి పత్రం సమర్పించారు. పాత ఊరిలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించ నున్నారని, ఈ ఊరేగింపు కార్యక్రమానికి పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ సుజాత శంకర్, ఎల్లా లింగయ్య మహాబలేశ్వరప్ప, బండి మల్లికార్జున, మూలింటి చంద్రశేఖర్ గౌడ్, నగరూరు మల్లికార్జున, ఓం నమశ్శివాయ, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను

# అమలు చేయాలి:టి నిర్మల


**డోన్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** బాలికల ఉన్నత పాఠశాల నందు సోమవారం ఐద్వా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి ఐద్వా కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు టీ.నిర్మల,జిల్లా నాయకు రాలు సేబారాణి,డోన్ మండల అధ్యక్షురాలు సెమిమ్ బేగం లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం తక్షణం అమలు చేసి వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అలాగే సంక్షేమాన్ని అందించడంలో మరియు మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళల సంక్షేమమే తమ ధ్యేయమని రాష్ట్రంలోని మహిళల ఆదాయాన్ని పెంచి మనోధైర్యాన్ని కల్పించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకే అధిక ప్రాధాన్యత కల్పించామని అనేక బహిరంగ సభల్లో మాట్లాడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకొచ్చి సంవత్సర కాలం గడుస్తున్న మహిళలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని రాష్ట్రంలో మహిళలకు భరోసా కల్పించే విధంగా పెట్రేగిపోతూ హత్యలు అత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న వారిని కచ్చితంగా శిక్షించాలని మహిళల భద్రతపై చట్టాలను కఠినంగా ఉండేవిధంగా తీసుకురావాలని లేని యెడల మహిళల భద్రతే ధ్యేయంగా ఐద్వా పోరాడుతుందని ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామత్ బీ, షబానా,సూర్య పద్మ, చాముండీ,మాధవి లత, బీబీ,హుస్సేనా బీ,తదితరులు పాల్గొన్నారు.




# పి4 సర్వే ద్వారా 43,021 బంగారు కుటుంబాలను గుర్తించాం

**త్వరలో ల్ రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** పి4 సర్వే ద్వారా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు గాను పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే చేసి రాష్ట్రంలో ఉన్న సంపన్నులను మార్గదర్శులుగా, అత్యంత పేదవారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారికి అవసరమైన చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 43,021 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్నత స్థాయి వ్యక్తులను గుర్తించి మార్గదర్శులుగా నమోదు చేయాలని మండల తహశీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు కూడా మార్గదర్శి కుటుంబాలను స్ఫూర్తిగా తీసుకొని బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగానే రెడ్ క్రాస్




సంస్థ వారు చెంచు కుటుంబాలను ప్రోత్సాహం ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు.

**బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభం...** జిల్లా కేంద్రంలో కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో త్వరలో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో వెయ్యి రూపాయలు చెల్లిస్తే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని, 12 వేలు చెల్లించి వైస్ ప్యాట్రాన్ గా, 25 వేలు చెల్లించి ప్యాట్రాన్ గా ఉండే అవకాశం ఉందని, ప్యాట్రాన్, వైస్ ప్యాట్రాన్ కు ప్రెసిడెంట్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మిగతా వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వెయ్యి రూపాయలు, ఆధార్ కార్డు, 2 ఫోటోలు ఇచ్చి శాశ్వత సభ్యత్వం పొందాలన్నారు. సభ్యత్వం పొందిన వారికి అవసరమైనప్పుడు లేదనకుండా బ్లడ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్కాస్ కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికిన సిబ్బందిని నియమించుకోవడానికి అధికారులు నేరుగా ఫైల్ ను జిల్లా ఇంచార్జి మంత్రి పంపుతున్నారని అలా కాకుండా జిల్లా కలెక్టర్ నుండి ఫైల్ పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజల నుండి వివిధ రకాల వినతులు ఇవ్వడం జరుగుతుందని వాటిని కూడా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## చెయ్యి చెయ్యి కలుపుదాం ఆర్డిటిని

# కాపాడుకుందాం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు:హరి గోపాల్ మాదిగ**

**రాయదుర్గం ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** పట్టణంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించడం



జరిగింది అనంతపురం జిల్లాలో గత 56 సంవత్సరాలుగా ఆర్ డి టి సంస్థ ద్వారా జిల్లాలో పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఈ బీసీ లో ఉన్న వెనుకబడిన వారికి కూడా అనేక రకాలుగా విద్య.వైద్యము. వ్యవసాయము మహిళా సాధికారత కళారంగం ఉన్నత విద్యా కొరకు ఆర్థిక సాయం లక్షలు పైగా గృహ నిర్మాణాలు విద్యాలయాలు అనేక రకాలుగా సేవలు అందించారు ఇలాంటి సంస్థ అనంత జిల్లాలో ఉండడం చాలా అదృష్టంగా భావించారు కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సంస్థకు రావలసినటువంటి ఫ్ సిర్ఏ నిధులు నిలిపివేయడం చాలా బాధాకరం అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఎమ్మెల్యే.ఎంపీ. ఎమ్మెల్సీ. లు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ఆర్డిటికి వస్తున్న నిధులను పునరుద్ధరణ చేయడానికి తోడ్పాటునందించి పేద ప్రజల జీవితాలు మార్చిన ఆర్డిటి సంస్థకు అండగా ఉంటూ ఈ జిల్లా వాసులైన ప్రజాప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి గారిని ముఖ్యమంత్రి గారిని ఒప్పించి పేద ప్రజల జీవితాలు వెలుగులు నింపడానికి తమ వంతు బాధ్యతగా పెద్దల దృష్టికి తీసుకెళ్లి యధాతథంగా ఆర్డిటీ సేవలు అందించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏ టీ ల్ గోవిందు మాదిగ సమన్వయకర్త శిరిగేదొడ్డి తిప్పేస్వామి. నియోజకవర్గ నాయకులు కలుగోడు హనుమంతు.గుమ్మగట్ట మండల నాయకులు భీమరాజు. డి.హీరే హాల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్. రాయదుర్గం మండల నాయకులు మెచిరి రాము.కోటి.రాయదుర్గం పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుప్.చంద్రశేఖర్ రెడ్డి.యువసేన నాయకులు నందీష్.తదితరులు పాల్గొన్నారు

## గుంతకల్లు న్యాయవాదులు ఉగ్ర దాడిని నిరసిస్తూ

# గుంతకల్లు పట్టణంలో ర్యాలీ

**గుంతకల్లు ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** జమ్మూ కాశ్మీర్, పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ గుంతకల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



న్యాయవాదులు విధులు బహిష్కరించి పట్టణం నందు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు కసాపురం రోడ్డు గుండా, మార్కెట్ రోడ్ లో ఎన్టీఆర్ సర్కిల్ మెయిన్ రోడ్డు పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాలు పట్టుకొని, ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. కేంద్రం గట్టి చర్య తీసుకొని ఉగ్రవాదాన్ని అణిచివేయాలని ఈ సందర్భంగా న్యాయవాదులు తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు హునుస్ అహ్మద్, గోపాల్ కృష్ణ, శివరావు, సురేష్ కుమార్, ఏజిపి హేమాద్రి, సీనియర్ న్యాయవాదులు, రజబ్ వలి,నాగ శేషు, లక్ష్మీనారాయణ, పత్తికొండ నాగరాజు,చంద్రశేఖర్, తిమ్మప్ప, జిపి.తిమ్మారెడ్డి, ధనుంజయ,రమేష్,సురేష్, రవీంద్ర కుమార్, ఈదురు వలి మస్తాన్వలి రాజశేఖర్,విద్యాసాగర్, ఆరిఫ్, శ్యామల, తాజుద్దీన్, పటాన్, తదితరులు న్యాయవాదులు గాంధీ చౌక్ నందు సమావేశమై ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించారు.

## మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానము ఈఓ ఎం. శ్రీనివాసరావు,స్థానిక సీఐ ప్రసాదరావు, అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామి అమ్మ వార్ల దర్శనానంతరము అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

## మతిస్థిమితం లేదు కాబట్టే చంద్రబాబు 99 పైసలకే వైజాగ్‌లోని

# భూములని ధారదత్తం

**50 సంవత్సరాలు నిండిన బీసీ సోదరులకు ఇస్తామన్న పెన్షన్ ఎప్పుడు ఇస్తారు**

**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**

**రావులపాలెం ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మతిస్థిమితం లేని మాటలు ఎవరు మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహిస్తున్నారని డాక అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రావులపాలెం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం గోపాలపురం లో జరిగిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడిన మాటలు విచిత్రంగా కనిపించేయన్నారు. జగన్మోహన్ రెడ్డి పైన విమర్శ చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ జగన్ మోహన్ మానసిక పరిస్థితి బాలేదని ఆయన ప్రతిపక్షం కోసం పోకిరి సినిమాలో ఆలీ మాదిరిగా భిక్షాటన చేస్తున్నారని రాజకీయ విమర్శ చేస్తే ఆయన తట్టుకోలేరని అన్నారు. మతిస్థిమితం లేనిది జగన్మోహన్ రెడ్డి కి కాదు మీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అని మతిస్థిమితం లేదు కాబట్టే 99 పైసలకే వైజాగ్ లోని భూములని ఉర్సా అనే కంపెనీకి ప్రజల సొమ్మును ధారదత్తం చేశారు విమర్శించారు. ప్రతి విమర్శ అనుకుని గత సంవత్సరం ఎన్నికలలో హామీ కింద 50 సంవత్సరాలు నిండిన బీసీ సోదరులందరికీ పెన్షన్ ఇస్తామన్న మీ నాయకుడు క్యాబినెట్లో ఉండి మీరు కూడా ఆయన్ని అడిగి పెన్షన్ ఎప్పుడు ఇస్తారో తెలపాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని, పైన ఉన్న ఏమి తెలపలేక పోతే మీ ప్రభుత్వ నాయకుడు చంద్రబాబు నాయుడు ని విశాఖపట్నం పిచ్ ఆసుపత్రిలో జాయిన్ చేయించి అప్పుడు విషయాలు తెలుసుకుని విమర్శించాలని హితువు పలికారు . ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువు నేల కల్పతరువు ఆర్డిటీ : ఎస్ఎఫ్ఐ

**రాయదుర్గం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆపద్బాంధవుడు మాదిరిగా ఆర్డిటి నిలిచిందని ఒక్క అనంతపుర జిల్లాకు మాత్రమే కాకుండా రాయలసీమ మొత్తం మరియు ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో పక్క రాష్ట్రమైన తెలంగాణలో పలు జిల్లాలలో ఆర్డిటి నిరంతరాయమైన, నిస్వార్థమైన తన సేవలను అందిస్తోంది ఎక్కడో స్పెయిన్ దేశం నుంచి మన దేశానికి వచ్చి మహారాష్ట్రలో తన సేవలను ప్రారంభించిన ఫాదర్ ఫెర్రర్ ను దివంగత ప్రజా నేత నీలం సంజీవరెడ్డి ఆహ్వానం మేరకు మహారాష్ట్ర నుంచి కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు వచ్చి ఇక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన ఫాదర్ ఫెర్రర్ గారు తాను చేయదలుచుకున్న నిస్వార్థ సేవలకు ఈ ప్రాంతం సరైనదని ఆలోచించి ఇక్కడి నుండే తన నిస్వార్థ సేవలను ప్రారంభించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడిగా నిలిచి ఈ దేశం కాకపోయినప్పటికీ ఇక్కడే తన స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడి ఇక్కడ బిడ్డగా బతికి ఎంతోమందిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సంస్థగా ఆర్డిటిని ప్రపంచంలో ఒక ప్రత్యేకతను తెచ్చి నిస్వార్థ సంస్థగా ఎదిగిన ఆర్డిటి నేడు నిధుల కొరతతో తన సేవలను అందించలేకపోవడానికి ఆటంకం ఏర్పడడం బాధాకర విషయం అని తెలిపారు. పేదల ప్రభుత్వమని పేదలకు ఎంతో మేలు మంచి చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం నేడు ఆ పేదలకు మంచి కాదు కదా చెడు చేయడానికి నడుం బిగించిందని ఒక ఉదాహరణగా చెప్పడానికి ఆర్డిటి సేవలను నిలిపివేసేలా ఆ సంస్థకు నిధులు రాకుండా అడ్డుకట్ట వేస్తున్న ఎఫ్.సి. ఆర్.ఏ ను నిలుపుదల చేయడాన్ని గమనించవచ్చు. 1969 నుంచి నిరంతర సేవలను అందిస్తున్న ఆర్డిటి సంస్థను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) ను ఉపయోగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన ఉద్దేశాన్ని తెలియజే స్తున్నది. ఏ పల్లెకు వెళ్లిన, ఏ వాడకు వెళ్లిన, ఏ తండాకు వెళ్లిన ఆర్డిటి ఇల్లులు, ఆర్డిటి సేవా సంస్థలు ఇకపై కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, మహిళలు, దళిత గిరిజనులు ఆర్డిటి ద్వారా ఉన్నతమైన స్థితికి వెళ్లారని ఇకపై ఆర్డిటి ద్వారా సేవలు దూరం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. నిస్వార్థమైన సేవలు అందిస్తున్న ఆర్డిటిపై కేంద్ర ప్రభుత్వం



అనాలోచితంగా కత్తి కట్టడం బాధాకరమైన విషయమని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆర్డిటికీ జరు గుతున్న అన్యాయాన్ని ఎదిరించడానికి కరువు బిడ్డలంతా తోడవాలని, జిల్లాలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు తమ పట్టింపులు అన్ని పక్కన పెట్టి కరువు జిల్లా కల్పతరువు అయిన ఆర్డిటి కోసం పోరాటం చేయాలని, ఆర్డిటి కోసం కాకపోయినా కరువు కరువు పీడిత ప్రజల కోసం అన్నా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కరువు పీడత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థ కు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) సమస్యను పరిష్కరించడానికి తన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో...

## గెద్దనాపల్లి గ్రామానికి చోటు తెచ్చిన తల్లి, కుమారులు

**కిర్లంపూడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గెద్దనావల్లి గ్రామానికి చెందిన విక్టరీ లైఫ్ చర్చ్ సంఘ కాపరి రెవరెండు దడాల విక్టర్ బాబు సతీమణి దడాల జాన్సన్




గ్లోరి మరియు పెద్ద కుమారుడు దడాల జోషీ రిచర్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. డిశంబర్ 1, 2024 లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్,విజయవాడ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో సంగీత వాయిద్య ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో 18 దేశాల నుంచి 1100 మంది సంగీత కళాకారులు పాల్గొని ఆన్లైన్లో గంటపాటు సరళీ స్వరాలను కీబోర్డుపై ఆలపించి ఆ వీడియోలను ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేసి ఈ ఘనత సాధించారు.1100 మంది పాల్గొనగా 1046 మంది ఈ రికార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో జరిగిన రికార్డు గ్రహీతల సదస్సులో పాస్టర్ దండింగి అగస్టిన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మన గెద్దనాపల్లి గ్రామానికి వరల్డ్ రికార్డ్ స్థాయిలో ఘనత దక్కినట్లు పాస్టర్ దడాల విక్టర్ బాబు గర్వంగా తెలియజేసారు.

## ఉగ్రవాదుల దాడి అమానవీయ చర్య

**సీతారామపురం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** కాశ్మీరులోని పుహల్గాం లో భారతీయులపై ఉగ్రవాదులు చేసిన కాల్పుల దాడి అమానవీయ చర్యగా నాసేన కోసం నా వంతు రాష్ట్ర




కమిటీ మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు పేర్కొన్నారు.కాశ్మీర్ పర్యాటకులపై పాకిస్థాన్ కు చెందిన ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద అంతానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చి ఏకతాటిపై నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదుల కాలుపుల్లో మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, ఉగ్రవాదులు వారిని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలని ఆయన కోరారు. ఉగ్రవాదుల దాడిలో నెల్లూరు జిల్లా కావలి ప్రాంతానికి చెందిన మధుసూదనరావు మృతి చెందిన విషయం తెలుసుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నూతినికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారని అందులో భాగంగా జనసేన పార్టీ మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు.

## మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**: సిఐటియు పిలుపు**

**చింతలపూడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** చింతలపూడి అంగన్వాడి ప్రాజెక్టు నందు కార్మికుల సమస్యలపై సిఐటియు నాయకులు మాట్లాడుతూ దేశంలో కార్మిక సమస్యలపై, హక్కులపై కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు దాడి అధికమైన సందర్భంలో 2025 మేడే




ఒక ప్రత్యేకత సంతరించుకుందని సిఐటియు చింతలపూడి మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు అన్నారు. పోరాడి సాధించుకున్నటువంటి సమ్మెహక్కు, ఎనిమిది గంటల పని దినాలు నిర్వీర్యం చేస్తానికి కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కనీస వేతనాలు, కార్మికుల సమ్మె హక్కు లేకుండా పార్లమెంట్లో బిల్లును అంగీకరింప చేసుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తుందని దీనివలన రాబోయే కాలంలో కార్మికులు జీతభత్యాలు, కార్మిక హక్కులకు భంగం కలిగినప్పుడు సమ్మె చేసే హక్కు కోల్పోతారని, ఇప్పటికే పెట్టుబడిదారులు ఇన్ఫోసిస్ , ఎల్ అండ్ టి మేనేజ్మెంట్లు కార్మికులు రోజుకి కనీసం 12 గంటలు పనిచేయాలని, ఆదివారం సెలవు దినాలలో కుటుంబ సభ్యులతో గడపటం మానివేసి కర్మాగారాలకు వచ్చి పని చేయాలని ప్రకటనలు ఇవ్వటం,రాబోయే కాలంలో కార్మికుల శ్రమను ఏ విధంగా వీరు దోచుకుంటారో మీరు మాటలలో విసదీకరించటం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్. నారాయణ అన్నారు. మేడే జయప్రదం చేయడానికి మేడే పోస్టర్ ను అంగన్వాడి చింతలపూడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎన్ సరోజిని, ప్రగడవరం సెక్టార్ నాయకురాలు కె. కవిత, వెంకమ్మ, ఎం. సత్యవతి ఆధ్వర్యంలో మేడే గోడ పత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెండు సెక్టార్ల అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు.

## పహాల్గంలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ

# న్యాయవాదుల నిరసన ర్యాలీ

**డోన్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రవాదులు 21 మంది భారతీయులను విచక్షణ రహితంగా కాల్చి చంపిన దాడిని ఖండిస్తూ డోన్ పట్టణంలోని బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శీలం భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో డోన్ కోర్టుకు చెందిన



న్యాయవాదులు నిరసన ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ దాడి చేసిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాస్కర్ నాయుడు,శివరామకృష్ణ, కృష్ణమూర్తి,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు పై కొందరు వ్యక్తులు మానసికంగా

# దాడులు సహించేది లేదు

**ఆయనకు మద్దతు తెలుపుతున్న పలు గ్రామాల ప్రజలు**

**తూర్పుగోదావరి/ గోకవరం ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** కోట్ల రూపాయలు ఖర్చు చేసి, నిత్యం ఆధ్యాత్మిక, ధార్మిక, ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పై కొందరు వ్యక్తులు మానసికంగా చేస్తున్న దాడులను సహించేది లేదని, కంబాల శ్రీనివాసరావుకు మేము అందరం అండగా నిలబడతామని, పలు గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం ఆయన కార్యాలయానికి వచ్చి మద్దతు తెలిపారు. కంబాల శ్రీనివాసరావుపై ఆయన సంస్థలో పనిచేసిన మాజీ అనుచరుడు, బంధువు మానసిక దాడులు, బెదిరింపులకు, పాల్పడటంతో తనకు ప్రాణహాని ఉందని కంబాల శ్రీనివాసరావు శనివారం వారిపై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. పత్రికలు టీవీల్లో వచ్చిన వార్తలు చూసి, విషయం తెలుసుకున్న రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గల్లోని పలు గ్రామాల నుంచి ప్రజల తరలివచ్చి, కంబాల శ్రీనివాసరావు పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీకు అండగా





మేమందరం ఉంటామని, ధైర్యంగా ఉండాలని, మీకేమైనా జరిగింతే ఊరుకోమని, మంచి పనులు చేసే వారికి ప్రజలు, దేవుడు ఎప్పుడు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారితో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనమందరం కూడా ధర్మం వైపు నడుస్తున్నామని, చివరి వరకు కూడా అలాగే ఉండాలన్నారు. భగవంతుడు, ప్రజల అండ ఉన్నంతవరకు తనకేమీ కాదన్నారు. ప్రజలకు ఎప్పుటిలాగే సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కటకం చలం, పచ్చారి నరసింహమూర్తి, బత్తిన వీరాంజనేయులు, సాయి, రాంబాబు దేశాల నరేష్, పసల గణేష్, మంగరౌతు పద్దా రాజు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బయ్యారంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తొలగించడం

# పిరికిపంద చర్య..!

**జెండాలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో పలు



గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తోరణాలను పలుకూడల్లలో, కరెంట్ పోల్స్ కు కట్టుకున్నారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో గాంధీసెంటర్ లో కొంత మంది గ్రామ పంచాయతీ సిబ్బంది వాటిని తీసి వేయడంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడుతూ రజతోత్సవ సభ జరుగుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు తమ పార్టీ జెండాలను కావాలని తీసివేశారని,ఇలాంటి పద్ధతి ఎక్కడ చూడలేదని,గతంలో బిఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించిన వారే వెనుక ఉండి పార్టీ మారి,పార్టీ జెండాలను జీర్ణించుకోలేక ఈ అనైతిక చర్యలకు పాల్పడి ఉండవచ్చని అన్నారు.పార్టీ జెండాలను తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పార్టీ అభివృద్ధిని కానీ, కార్యకర్తల మనోభావాలను కానీ ఎక్కడ దెబ్బ తీయలేరని,రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించి ప్రజల్లో ఆదరాభిమానాలు చొరగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఎర్రసంగి పాపయ్య, భూక్య శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,పోతుగంటి గణేష్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్యాపిలి ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్యాపిలి పట్టణానికి చెందిన హుసేనాపురం వెంకటేష్ (50) మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ప్యాపిలి పట్టణానికి చెందిన హుస్సేనాపురం వెంకటేష్ (50), డ్రైవర్ సూరి ఇద్దరు కలిసి మామిడి కాయల లోడుతో బొలేరోలో హైదరాబాద్ మార్కెట్ కు బయలుదేరి వెళ్లాగా రింగ్ రోడ్డు వద్దకు చేరుకోగానే రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ మృతి చెందగా సూరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

# హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు

**ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి**

**మహానంది ఏప్రిల్ 28 సూర్య న్యూస్** వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం




మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మే 8 నుంచి పాండురంగ విఠలేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాలు

**సీతారామపురం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** సీతారామపురం పంచాయతీలోని పంద్రంగి గ్రామం నందు వెలసిన శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మే 8వ తేదీ



నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి దేవస్థానం భక్త బృందం తెలిపారు.ఈ సందర్భంగా వారు వివరాలు తెలుపుతూ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మే 8వ తేదీన కలశ స్థాపన, అభిషేకము, అంకురారోపణ ధ్వజారోహణ, 9వ తేదీన పూజలు అభిషేకం హనుమంత సేవ, 10 వ తేదీన పూజలు గరుడసేవ, 11వ తేదీన స్వామి వారి కళ్యాణం, 12వ తేదీన పూజలు, రథోత్సవం పారువేట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు జరిగే ఐదు రోజులు నిత్య అన్నదానం ను పలువురు దాతల సహాయంతో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కావున భక్తులందరూ విచ్చేసి విటలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

### బీఈడీ మూల్యాంకన కేంద్రాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి

# ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పర్యవేక్షణ

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బీఈడీ మూల్యాంకన కేంద్రాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య



ఎస్ ప్రసన్న శ్రీ పర్యవేక్షించి సీనియర్ అధ్యాపకులకు తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీ అనుభవం జోడించి తగిన విధముగా మూల్యాంకనం చేయాలని సూచించారు. బి ఓ ఎస్ చైర్మన్ డా. కె. సుబ్బారావు ఆధ్వర్యంలో సుమారు 72 మంది అధ్యాపకులచే ఈ మూల్యాంకేంద్రం జరుగుతుందని సుమారుగా 10,600 మూల్యాంక పత్రాలు ఉన్నాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, బీఈడీ విద్య కళాశాల సహాయ ఆచార్యులు వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విశ్వబ్రహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలి

**బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఆదుకోండి..500 కోట్ల నుండి 1000 కోట్ల వరకు వరకు విడుదల చేయాలి**

**రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్**

**కోనసీమ /రావులపాలెం బ్యూరో ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** కుల వృత్తులను నమ్ముకుని బ్రతుకుతున్న విశ్వబ్రహ్మణులను ఆర్థికంగా ఆదుకుని తగిన న్యాయం కూటమి ప్రభుత్వం చేయాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రహ్మణుల సంఘం డిమాండ్ చేశారు. ఆదివారం రావులపాలెంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణసంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని కోనసీమ జిల్లా అధ్యక్షులు ర్యాలీ రాజశేఖర్ అధ్యక్షత వహించగా విశ్వబ్రహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులతో చర్చించి పలు సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఇంటింటే వాళ్ళ ఫోన్ నెంబర్ తో సహా సంఖ్య ఎంత ఉన్నది అనేది రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. విశ్వబ్రహ్మణులకు రాష్ట్రంలో సరైన గుర్తింపు దక్కట్లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వాల ఏర్పాటుకు భాగస్వామ్యం ఉన్న సరైన పదవులు పొందకపోవడం బాధాకరమని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏవైతే హామీలు బీసీ కులాలన్నిటి తగిన న్యాయం చేస్తానన్నారో, అటువంటి హామీలు చూసిన తర్వాత మా నాయకత్వం అంతా కూడా ఆ కాన్సన్సెస్లో నూటికి నూరు శాతం కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి విశ్వబ్రహ్మణులను పనిచేశారని గుర్తు చేశారు. అందుకే మేము ఈరోజు ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాము డిమాండ్ చేస్తా ఉన్నాం అని వారు పేర్కొన్నారు. అయ్యా ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులు అయింది




విశ్వబ్రాహ్మణులకు పిలిచిన డిమాండ్స్ ఏమైతే ఉన్నాయో కార్పొరేషన్ విశ్వబ్రాహ్మణులకు ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ కి అనుసంధానం చేసే విశ్వబ్రాహ్మణ పంచ వృత్తిదాయలకు వచ్చే విధంగా చేస్తామన్నటువంటి మీ యొక్క నిర్ణయాన్ని ఇంప్లిమెంట్ చేసే కనీసం 500 నుంచి 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని న్యాయం చేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ఏదైతే 18 డిమాండ్లతో ప్రభుత్వంలో వెంట పట్నంలో మీరు పెదనలో ఎలాగైతే పరిశ్రమలు న్యాయములో కేటాయించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఆ డిపార్ట్మెంట్స్ కి ఫైల్స్ వెళ్లడం ముఖ్యమంత్రి ని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున కోరుతూ ఉన్నాము అని, సంఘీయులందరితో కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసుకున ఈ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విన్నవించుకుంటున్నట్లు వారు చెప్పారు. ఈ కూటమి ప్రభుత్వం బిసి కుల సంఘాల నుంచి ఎవరైతే మీ దగ్గర పని చేశారు మా యొక్క సంఘం కూడా మీతో పని చేసిన నాయకత్వాన్ని గుర్తించి చైర్మన్ అదే విధంగా డైరెక్టర్స్ పదవులు వెంటనే కేటాయించి నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. అలాగే కోనసీమ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు చేతి వృత్తినే నమ్ముకోవడం వల్ల ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఆధునిక టెక్నాలజీ వల్ల యంత్రాలు పనిచేయడం చేతి వృత్తికి విలువ లేదని ఇలాంటి పరిస్థితి లో కుటుంబాలు పోషించుకోవడం భారంగా మారిందన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం గుర్తించి సబ్సిడీ రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పిస్తే ఆర్థికంగా స్థిరపడి తమ కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందని విశ్వబ్రాహ్మణుల జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ దార్ల పాపయ్య చారి, కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్. కోశాధికారి కొసనా భీమశంకర్. కొచ్చర్ల కోటేశ్వరరావు. గారు అను పోజు సాంబమూర్తిగారు. ధవలేశ్వ రపుసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయక నిధి కింద

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** పట్టణంలో టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లబ్ధి పొందిన లబ్ధిదారులకు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట్ల గ్రామానికి చెందిన మిద్దె ఇస్మాయిల్ కు 1,40,000 మరియు అదేవిధంగా బాచేపల్లి తండా గ్రామానికి చెందిన దేవమ్మకు రెండు లక్షల 75 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధ్యత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా కి మరియు భార్గవ్ రాం దంపతులకు సీఎం నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సారాయి నిర్మూలనపై నవోదయం 2.0 మండల సభ



**చింతలపూడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు శ్రీలత మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎమ్మార్వో ఆఫీసులో ఎమ్మార్వో ఆధ్వర్యంలో నవోదయం 2.0 నాటు సారాయి నిర్మూలన దిశగా మండల సభ జరిగింది. ఈ మండల సభకు సభ్యులుగా ఎంపీడీవో,పోలీస్ ఎస్ఐ,డిప్యూటీ తహసిల్దార్ ,పంచాయతీ సెక్రటరీ, వివిధ రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు హాజరయ్యి మండల లెవెల్ కమిటీని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**ప్రమాదంలో మృతి చెందిన జనార్ధన్**

**రుద్రవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** మండల కేంద్రం లోని బెస్త కాలనీలో ఉన్న జనార్ధన్ అలియాస్ జన ( 42) విద్యుత్ షాక్ తో సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



గ్రామస్తుల వివరాల మేరకు జనార్ధన్ గత 20 సంవత్సరాల నుంచి గ్రామంలో కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. సోమవారం బెస్త కాలనీ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ తీగలను సరి చేసేందుకు సంబంధిత లైన్ మాన్ జనార్ధన్ తో విద్యుత్ తీగలను సరిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై జనార్ధన్ స్తంభం పైనుంచి కింద పడ్డారన్నారు. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే రుద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ చికిత్స అనంతరం 108 వాహనంలో నంద్యాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడన్నారు. మృతునికి భార్య విజయలక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. విద్యుత్ సిబ్బంది ఎల్సీ తీసుకోకుండా ఇలా పనులు చేయించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్మెన్ ఉండి కూడా ఇతరులతో పనులు చేయించడం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంతో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బయ్యారంలో మిషన్ భగీరథ వాటర్ రాక

# జనం ఇక్కట్లు..!!

**గత రక్షిత మంచినీటి వ్యవస్థలో.. బావులు ఉన్నా నిరుపయోగం..?**

**మహబూబాబాద్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో మండు వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి,మిషన్ భగీరథ మంచినీరు రాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.కొంత మంది మంచినీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ల వరకు వెళ్లి మంచినీటిని కొనుగోలు చేస్తూ కాలం వెళ్ళదిస్తున్నారు. మరి కొంతమంది పేదలు జాఫర బాధలోని బోరింగ్ పంపు వద్ద మంచి నీటిని తీసుకువస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొంతమందికి వారి స్వగృహాలలో మంచినీటి బావులు లేక మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడి ఉండటంతో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో బయ్యారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ ట్యాంకర్లతో బావులు లేని వారికి నీటి సప్లై చేస్తూ ఉన్నారు.పంచాయతీ పరిధిలో గతంలో రక్షిత





మంచినీటి బావులు జాఫర్ బాద్ సమీపంలో లక్షల రూపాయలు వెచ్చించి విద్యుత్ మోటారు,పైపు లైన్ నిర్మాణాలు చేపట్టి ప్రతి వీధికి పైప్ లైన్ ఉన్న నీటి సప్లై మాత్రం కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ మంచినీరు సాంకేతిక లోపం ఉన్న సమయంలో గతంలో ఉన్న రక్షిత మంచినీటి భావుల నుండి నీటిని విడుదల చేస్తే స్థానికులకు నీటి కొరత ఉండేది కాదు కదా అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ సాంకేతిక లోపం ను సరిచేసి మంచి నీటిని విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మిషన్ భగీరథ అధికారి ఏఈని వివరణ కోరగా గత పది రోజుల నుండి మిషన్ భగీరథ పైప్ లైన్ సాంకేతిక లోపం ను ఇల్లందు ఏరియాలో గుర్తించినట్టు రెండు మూడు రోజుల్లో పునరుద్ధ పునరుద్ధరణ పరులు చేపట్టి యధావిధిగా మంచినీటిని విడుదల చేస్తామని తెలిపారు.

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో...

## ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు– డిఎస్పీ తిరుపతి

**మహబూబాబాద్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని ఇల్లందు – మహబూబాబాద్ ప్రధాన రహదారులపై నామాలపాడు, ధర్మాపురం పరిసర ప్రాంతాలలో మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరిగి కొంత మంది మృత్యువాత పడ్డారని దీనిపై అవగాహన కోసం రహదారుల మూలమలుపుల వెంట, తదితర పరిసర ప్రాంతాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బయ్యారం




ఎస్సై కే.తిరుపతి సూచిక బోర్డు లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు, గార్ల,బయ్యారం సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ మూల మలుపుల వద్ద వాహనదారులు ఆజాగ్రత్తగా వెళ్లకుండా జాగ్రత్తగా వెళ్లి తమ గమ్యస్థానాలను చేరుకోవాలనే ఉద్దేశంతో సూచిక బోర్డులను వాహనదారులు గమనించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాష,సతీష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాట దీక్ష దినం మేడేను జయప్రదం చేయండి

**కుక్కునూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మేడే ప్రదర్శన సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రవి పిలుపునిచ్చారు. దాచారంలో బాడీస సుజాత అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు సోమవారం నాడు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, 12 గంటలు పని గంటలకు వ్యతిరేకంగా పోరాడి 8 గంటలు పని విధానం సాధించుకున్న సందర్భంగా మే 1వ తేదీన కార్మికులు మేడేను ఘనంగా జరుపుతారు అని, మేడే రోజు కుక్కునూరు మండల కేంద్రంలో బారి ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సభలో,ప్రదర్శనలో కార్మికులంతా ఐక్యంగా పాల్గొనాలి అని అన్నారు. మే 20 తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా జరిగే పోరాటంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ



కూలీలు,ఉపాధిహామీ కూలీలు పాల్గొనాలి అని, 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు ఉరితాళ్లుగా కేంద్ర ప్రభుత్వం మార్చుతుంది అని, విమర్శించారు. మే 20 తేదీన కార్మికుల శక్తి ఏంటో ప్రభుత్వాని చూపించాలి అని, ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ క్లాసుల్లో సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా కార్యదర్శి మోడియం నాగమణి,సీపీఎం మండల కార్యదర్శి భుయ్యాన శ్రీను, సిఐటియు నాయకులు తిరోజుల సురేష్,మెడవరపు రమాదేవి, వర్స మంగ,కణితి మంగ, అన్నపూర్ణ, అలివేలు, కృష్ణవేణి, షేక్ వలిపాషా,గొంది దుర్గమ్మ,సున్నం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 29 ఏప్రిల్, 2025

## ప్రకృతి వ్యవసాయం కూరగాయల ద్వారా మంచి ఆరోగ్యం

**విడవలూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరలు తినటం ద్వారా మంచి ఆరోగ్యం వస్తుందని ప్రాజెక్ట్ మేనేజర్



ఎం కొండయ్య చెప్పారు. విడవలూరు మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను ఆకుకూరలను అమ్ముతామని ఆయన తెలిపారు. సోమవారం మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పూర్తి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించినటువంటి కూరగాయలు మరియు ఆకుకూరలను ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ప్రదర్శించి అమ్మడం జరిగింది. గ్రీవెన్స్ సెల్ కు వచ్చిన ప్రజలు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను కొనుగోలు చేసినారు. మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలను తినడం ద్వారా మంచి ఆహారమును ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాల్ ఇంచార్జి కె మహేంద్ర మండల క్యాడర్ సిబ్బంది పాల్గొన్నారు.

### నిజాయితీతో ప్రయత్నించండి...

## బ్రోకర్ల మాయలో పడవద్దు

: మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**నియోజకవర్గంలో అక్రమాలకు ఆస్కారం లేదు - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్స్ విడుదలైన ఈ శుభ సందర్భంలో, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసేందుకు సిద్ధమవుతున్న యువతీ



యువకులకు, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ తరపున, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నోటిఫికేషన్స్ వెలువడిన నేపథ్యంలో, కొంతమంది దళారులు, బ్రోకర్లు "మేము మంత్రిగారితో మాట్లాడతాం, ఉద్యోగాలు ఇప్పిస్తాం" అంటూ డబ్బులు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. ఎవరూ కూడా వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీ పరీక్షలు పూర్తిగా ట్రాన్స్పరెంటుగా, మెరిట్ ఆధారంగా జరుగుతాయని స్పష్టం చేశారు. మీరు మీ చదువుతో, మీ కృషితో ఉద్యోగాలు సాధించాల్సిన అవసరం ఉందని, దళారీలను నమ్మకుండా స్వయంకృషితో విజయాన్ని అందుకోవాలని కోరారు. అదే విధంగా, మంత్రిగారి కార్యాలయం పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు, అధికారులను భ్రష్టుపట్టించే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల గురించి వెంటనే మాకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తురు. ల్యాండ్ గ్రాబింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా మంత్రిగారి పేరు ఉపయోగించినా, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హెచ్చరించారు. అవిశ్రాంతంగా ప్రజలకు సేవ చేయడం మాత్రమే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ ధ్యేయమని, డబ్బుకు ముడిపడి చేసే వ్యవహారాలకు చోటు లేదని స్పష్టం చేశారు. చివరిగా, మళ్లీ ఒకసారి యువతీ యువకులకు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి దళారీల మాయలో పడకండి, నిజాయితీతో ప్రయత్నించి విజయాన్ని సాధించండి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే మాకు తెలియజేయాలని హరీష్ బాబు పేర్కొన్నారు.

## ఒకరి సర్వీస్ ఒకరికి వేలల్లో చేతులు మార్పిడి

నిమ్మకు నీరెత్తిన విజలెన్స్ అధికారులు

**చౌడేపల్లి ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** మండలం లో చాలా చోట్ల ఒకరి పేరున గల ట్రాన్స్ ఫార్మర్లు ఇంకోక్కరి పెట్టడం, ఒకరి సర్వీసు లో ఇంకోక్కరు వాడుకోవడం



జరుగుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే మండలం లో చాలా చోట్ల నిబంధనలు ఉల్లంగించి కార్యాక్రమాలు చేస్తున్నారు. నిబందనల ప్రకారం ఐతే ఒకరి సర్వీసు ఇంకోక్కరు వాడకూడదు, కేబుల్ వేసేటప్పుడు ముప్పై మీటర్లు దాటితే ఖచ్చితంగా కొత్తపోల్ వేయాల్సి ఉండగా సుమారు ఎబ్బైఎనబై మీటర్లు కేబుల్ లాగిన దాఖలాలు ఉన్నాయి. అంతే కాకుండా చాలా చోట్ల సర్వీసులే ఒకచోట నుండి ఇంకోచోటికి మార్చేసిన పరిస్థితులు ఉన్నాయి. అంతే కాకుండా పుంగనూరు పరిధిలో పెద్దపంజాణి లో భూమి ఒకరిది, సర్వీసు కు చలాన్ కట్టినది ఒకరు, అలాగే వివాదం ఉన్న భూములకు, బ్లాక్ లో గల భూములకు సైతం విద్యుత్ శాఖ అధికారులు మెటీరియల్స్ ఇస్తున్నారు. ఈ నేపత్యంలో భారీగా నగదు చేతులు మారుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా పట్టణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన మెస్ ల వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది. కనీసం ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు పెంచి, చుట్టుప్రక్కల గడ్డి తొలగించి, మెస్ వేయడంవలన ఉపయోగం ఉంటుంది, అంతే గాని ఎటువంటి ఎత్తు పెంచకుండా ట్రాన్స్ ఫార్మర్ కు కంచె వేయడం వలన ఏదైనా వాహనంగాని. జంతువు గాని డీ కొడితే సదరు మెస్ ట్రాన్స్ ఫార్మర్ పై పడి ఇంకా ఎక్కువ నష్టం సంభవించే ఆస్కారము ఉంది. కావున మొదట ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు పెంచాలి. అలాగే ఇంతలా అవినీతి జరుగుతుంటే విజిలెన్స్ అధికారులు ఎందుకు మొద్దునిద్రలో ఉన్నారు. అంటే ఇందులో వాటాలు ఏమైనా అందుతున్నాయేమో అనే అనుమానం కల్గుతుందని, ప్రజలు కోరుతున్నారు.

### రెవెన్యూ వీఆర్ఏ దాడిని తీవ్రంగా ఖండించిన

## సిఐటియు ఎంప్లాయిస్ యూనియన్

**రైల్వే కోడూరు ఏప్రిల్ 28 సూర్యా న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఓబులవారిపల్లె




మండలం గాదెల వీఆర్ఏ పెంచలయ్య పై డ్యూటీలో రి సర్వే నోటీసులు పంపిణీ చేస్తుండగా అదే గ్రామస్తుడు మనీ దాడి చేసినందుకు నిరసనగా ధర్నా నిర్వహించడం జరిగినది తక్షణం అరెస్టు చేయాలని వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని గౌరవ వేతనంతో పనిచేసి గ్రామ సేవకులు అక్రమ డ్యూటీలో రద్దు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోడూరు వీఆర్ఏలకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని నైట్ వాచ్మెన్ అటెండర్ డ్రైవరు పోస్టులు భర్తీ చేయాలని 20% నుండి 70 శాతానికి ప్రమోషన్లు పెంచాలని నామినేళ్లను వీఆర్ఏలుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 చెల్లించాలని తెలంగాణ మాధురి పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగినది తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ వీఆర్ఏ సంఘం కార్యదర్శి లక్ష్మీకర్ బలరాం నాగరాజా సురేంద్ర, సుబ్రహ్మణ్యం గోపి గోవర్ధన్ వెంకటస్వామి నవీన్ రాజేష్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను ఏకతాటిపై నడిపించడంలో ఆమెకు సాటి మరవరు రారు

**నిత్యం ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటూ బీసీల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి**

**బీసీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న జిల్లా బీసీ సంఘం అధ్యక్షురాలు పద్మ యాదవ్**

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం



అధ్యక్షురాలుగా తెలుగుదేశం నాయకురాలుగా మరియు యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్బీసీలను ఏకతాటిపైకి తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ నిరంతరము అలుపెరగని కృషి చేస్తున్నటువంటి దివిటి పద్మా యాదవ్ వైసిపిఅరాచకాలపై అలుపెరిగినీ పోరాటం చేస్తూ వారు చేసిన భూధందా మద్యం ఇసుక అక్రమ రవాణా తదితర వాటిపై అన్నమయ్య జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ టిడిపి జిల్లా బీసీ విభాగం బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్నారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావన అప్పుడు నుంచి పద్మ యాదవ్ కుటుంబము అంతా ఈ క్షణం వరకు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం బి పద్మబీసీలను ఏకతాటిపైకి తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ నిరంతరము అలుపెరగని కృషి చేస్తున్నటువంటి దివిటి పద్మా యాదవ్ వైసిపిఅరాచకాలపై అలుపెరిగినీ



పోరాటం చేస్తూ వారు చేసిన భూధందా మద్యం ఇసుక అక్రమ రవాణా తదితర వాటిపై అన్నమయ్య జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ టిడిపి జిల్లా బీసీ విభాగం బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్నారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావన అప్పుడు నుంచి పద్మ యాదవ్ కుటుంబము అంతా ఈ క్షణం వరకు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం బి పద్మఅభ్యర్థుల గెలుపు కోసం బి పద్మయాదవ్ క్రియాశీలకపాత్రపోషించినారు అనడంలో అతిశయోక్తిలేదు పార్లమెంటు పరిధిలోఆరునియోజకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామంలో జయహెూ బీసీ సదస్సులు విజయవంతంగా నిర్వహించి టిడిపి శ్రేణులతో సరికొత్త ఉత్సాహాన్నినింపినా జిల్లాలోబీసీల కోసం అభివృద్ధి ఐక్యతమహిళా సాధికారిక ప్రయోజనాలకోసం కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీలో బీసీలను అందరినీ ఏకంగాచేస్తున్నటు



వంటి మహిళానాయకురాలు దివిటీ పద్మయాదవ్, ఆంధ్రప్రదేశ్ రథసారథి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక రంగాలలో మరియు రాజకీయరంగాలలో ప్రధానప్రాముఖ్యతఅనేక రంగాలలో మరియు రాజకీయ రంగాలలో ప్రధాన ప్రాముఖ్యత కల్పిస్తున్నారు. వారికి అన్నమయ్య జిల్లా బిసి సంఘసంక్షేమం నుంచి మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో కూ టమి ప్రభుత్వం నిర్వహించారు ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో పాలుపంచుకుంటూ బిసి అందర్నీ ఐక్యతగా ముందుకు తీసుకెళుతూ ప్రతి బీసీ మహిళలు కానీ బిసి వారికి అండగా ఉంటూ వారినీ అభివృద్ధి చేయుటకు ముందున్నారని చెప్పడంలో ఎలాంటి సంకోచం లేదు..

### ఆ.ర్డి.టి. సంస్థ పై విధించిన ఎఫ్.సి.ఆర్. ఫారిన్ కాంట్రిబ్యూషన్

## రెగ్యులేషన్ యాక్ట్ పునరుద్ధించాలి

**యాడికి ఏప్రిల్ 28 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి తె.దే.పా. నాయకులు జనసేన నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. తెదేపా



మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాట్లాడుతూ ఆ.ర్డి.టి. ట్రస్ట్ 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్, అన్నె ఫెర్రర్ దంపతులచే ఆ.ర్డి.టి.సంస్థ అనంతపురం జిల్లాలో స్థాపించబడినదని గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలించడానికి ఈ సంస్థ ఎంతగానో కృషి చేసిందని విద్య, వైద్యం, పేదలకు ఉచిత ఇళ్ల నిర్మాణం, ఆ.ర్డి.టి.సంస్థ జిల్లాలోని బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ క్రాసింగ్ లలో ఆసుపత్రుల ద్వారా పేదలకు వైద్యసేవలు అందించడంతోపాటు పల్లెల్లో నిరక్షరాస్యులకు విద్యా బోధన కార్యక్రమాలను, నిర్వహించి ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. అలాంటి సంస్థ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నందున దానిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి ని వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, తిరంపురం నీలకంఠ, నాగముని రెడ్డి, తాండ్రవిక్రమ్, బద్దెలరాముడు, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, ఆదిశేషయ్య, రామాంజి, హాజీ పిరా, మహమ్మద్ రఫీ, టీ. వెంకటేష్, కోటవీధి షేక్ష, కోడూరు నీలఖంటేశ్వర్ రెడ్డి, వంకం నాగరాజు, ఓబన్న, పప్పు వెంకటేష్, నాగరాజు, అరుణ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశువుల తొట్ల పరిశీలన

**సి.బెళగల్ ఎప్రిల్ 28 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న పశువుల నీళ్ల తోటిని



ఉపాధి హామీ పథకం జె ఈ రంగస్వామి పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ మండలం లోని ఏ గ్రామంలోనైనా గ్రామస్తులు పశువుల నీళ్లతోటిని నిర్మించడానికి ముందుకు వస్తే ఉపాధి హామీ పథకం కింద పశువుల నీళ్లతోటిని మంజూరు చేస్తారని తెలుపుతూ పశువుల నీళ్లతోటిని 5 మీటర్ల పొడవు రెండు మీటర్ల వెడల్పుతో రెండు మీటర్ల ఎత్తుతో నిర్మించాలని తెలిపారు గ్రామాలలో పశువుల నీళ్లతోటిని నిర్మించుకోవడం వలన పశువులకు నీరు త్రాగడానికి ఇవి ఉపయోగపడతావని తెలిపారు ,అనంతరం మారం దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసిన వాటిని కొలతలను తీసుకున్నారు ఉపాధి హామీ వేతనదారులు కొలతల ప్రకారం పనులు చేస్తే ఒక రోజుకు 300 రూపాయలు వేతనం లభిస్తుందని తెలియజేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ

**చిన్నగొట్టిగల్లు ఎర్ర వారి పాలెం మండలం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**పార్టీలకు అతీతంగా చెక్కులను మంజూరు చేయించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబంధించిన 32 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 63 లక్షల35 వేల783 రూపాయలు మంజూరు



చేసిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో , యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 63 లక్షల 35 వేల 783 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పార్టీలకు అతీతంగా అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తీసుకెళ్ళారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్త నాని చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు .మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాల సమస్యలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడంతో చిన్నగొట్టిగల్లు మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల తరఫున చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు చంద్రగిరి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి గిరి జనార్దన్ శెట్టి ఆంజనేయులు కోటమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎంపీడీవో నగేష్ కుమారి

**విడవలూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే మండల ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించాలని విడవలూరు ఎంపీడీవో ఆఫీసులో




సోమవారం ఎంపీడీవో టి నగేష్ కుమారి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో పీ ఆర్ డి మస్తాన్, విడవలూరు కార్యదర్శి ఎస్ దాని భాష, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### నిబంధనలను పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై

## చర్యలు తీసుకోవాలి

**హిందూపురం ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** ప్రవేట్, కార్పొరేట్ కళాశాల ల పైచర్యలు తీసుకోవాలి అని పెనుగొండ పట్టణంలో జిల్లా ఉపవిద్యా శాఖలో డివిజనల్ విద్యా శాఖ అధికారి కార్యాలయంలోని క్యాంపు క్లార్క్ సోనీ కి సోమవారం వినతి పత్రం అందచేసిన విద్యార్థి సంఘం నాయకులు ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బాబావలి పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. దానితోపాటు అధిక ఫీజులు వసూలు చేస్తు పాఠశాల ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫామ్ టైలు షూస్ మరియు ఇతర సమగ్రి ఇక్కడే కొనాలని నిబంధన పెట్టి దాని రూపంలో కూడా అధిక ఫీజు వసూలు చేస్తున్నారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నారు బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అలాంటి విద్యా సంస్థల పైన కూడా




చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము 9వ తరగతి విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా పాఠశాలలోనే పదవ తరగతి సిలబస్ చెబుతూ తరగతుల నిర్వహిస్తున్నారు అలాంటి పాఠశాలల పైన విద్యాశాఖ అధికారులు గుర్తించి శాఖ పురమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి భగత్ మరియు పెనుకొండ పట్టణ పి డి ఎస్ యూ నాయకులు అనిల్,తజంబుల్, బాబావలి,కైఫ్ చిన్న ,రిహాన్, ఉజెఫా,అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతీ నగర్ లో రోడ్డుపై ఇసుక, కంకర..!

**మున్సిపల్ అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..?**

**జారీ పడుతున్న వాహన దారులు**

**సాయంత్రం ఒక వాహనదారుడు క్రిందపడి తీవ్రగాయాలు**

**నంద్యాల ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** పట్టణంలో కొత్త సిమెంట్ రోడ్డు వేసినందుకు సంతోషించాలో బాధ పడాలో ప్రజలకు అర్థం కానీ పరిస్తితి.కోట్లాది రూపాయలతో రోడ్డు



నిర్మించారు కానీ రోడ్డుపై వదిలేసిన ఇసుక,కంకర ఎత్తివేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గుర వుతున్నారు.రోడ్డు ఏర్పాటుకావడంతో ప్రజలు ఉపయోగించు కుంటున్నారు. రోడ్డుపై అక్కడక్కడ ఇసుక,కంకర ఎత్తివేయకపోవడంతో పలుసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినా పలితం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కాంట్రాక్టర్ బడా బాబు కావడంతో ఆయన దృష్టికి తీసుకొని పోవాలన్నా కష్టంగా మారిపోయింది.ప్రజల కోసం రోడ్డు వినియోగంలోకి తీసుకొచ్చే తప్పుడే రోడ్డుపై ఇసుక,కంకర లేకుండా చూసే బాధ్యత మున్సిపల్ అధికారులకు ఉన్నా మాకేం అనే దోరణిలో ఉన్నారు.ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం ఒక వాహన దారుడు ఇసుకవద్ద మోటారువాహనం అదుపుతప్పడంతో క్రిందపడి తీవ్రగాయాలైనట్టు సమాచారం.వాహనదారుడు క్రీడపడిపోవడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు ఆటోలో ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం.అధికారులు ఇప్పటికైనా ఆ రోడ్డులో ఇసుక,కంకర తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో కలెక్టర్ పూజలు



**మహానంది ఏప్రిల్ 28 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దంపతులు సోమవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో కలెక్టర్ దంపతులను శేష వస్త్రాంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**:రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్నంలోని రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పద్మని & రాఘవేంద్ర సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల






నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిశేషు, మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది .ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్ పాల్గొనడ మైనది మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానము రక్తదానం చేయాలను కున్నవాళ్లు 9391553146. 97311 35903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని నాగ రాజు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు జయ ప్రకాష్, నాగరాజు, ఆదిశేషు, తదితరులు పాల్గొని దాత పద్మని రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## మున్సిపల్ వైస్ చైర్మన్ గా మదార్ సాహెబ్..!

**నిరంకుసత్వం నుంచి ప్రజాస్వామ్యం వైపు - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** మాచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా







ఎన్నుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన కౌన్సిల్ సమావేశంల మదార్ సాహెబ్ ను వైస్ చైర్మన్ గా బలపరుస్తూ.. 17 మంది కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. దీంతో ఎన్నికల అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ వ్యవహరించి, కౌన్సిలర్ల ఆమోదాన్ని ధ్రువీకరించారు. దీంతో మదర్ సాహెబ్ వైస్ చైర్మన్ గా ఎన్నిక లాంఛనమైంది. అనంతరం జాయింట్ కలెక్టర్, గురజాల ఆర్డీవో మురళి ఆయనకు డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. అనంతరం మదార్ సాహెబ్ పదవీ బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎక్స్అఫీసియో మెంబర్ గా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి మదార్ సాహెబ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

**నిరంకుసత్వం నుంచి ప్రజాస్వామ్యం వైపు..!**

వైసిపి ప్రభుత్వం హయాంలో మాచర్ల మున్సిపాలిటీలో నిరంకుసత్వం రాజ్యమేలిందని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నామినేషన్ వేయడానికి వచ్చిన టిడిపి, బిజెపి, జనసేన నాయకులపై దాడులు, కేసులు పెట్టి మరి 31 వార్డుల్లో 31 మంది వైసిపి నాయకులను కౌన్సిలర్ గా ఏకగ్రీవం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 10 నెలల కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి.., వైసిపి కౌన్సిలర్లు స్వచ్ఛందంగా వచ్చి టిడిపిలో చేరుతున్నారని పేర్కొన్నారు. మాచర్ల మున్సిపాలిటీ సర్వతో ముఖంగా అభివృద్ధి సాధించే దిశగా కౌన్సిల్ పనిచేయాలని సూచించారు. పట్టణం అభివృద్ధి చెందితే, ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు కచ్చితంగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**జూలకంటి కుటుంబం ఇచ్చిన మాటకు కట్టుపడి ఉంటారు..!**

జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంబల హయాం నుంచి జూలకంటి కుటుంబం ప్రజలకు కట్టుబడి ఉంటుందని వైస్ చైర్మన్ మదర్ సాహెబ్ పేర్కొన్నారు. ఆ వారసత్వం నుంచి వచ్చిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తనకు వైస్ చైర్మన్ పదవీని కానుకగా ఇచ్చారని తెలిపారు. అనంతరం మదార్ సాహెబ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జూలకంటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమం లో 39 అర్జీలు

**చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ డి.నరసింహా కిషోర్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల





పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 39 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పి( క్రైమ్స్) శ్రీ ఎల్. అర్జున్, డి.ఎస్.పి( ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీ శ్రీనివాస రావు , ఇన్స్పెక్టర్( డి సి ఆర్ బి) శ్రీ పవన్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ, ఆటో ఢీ, ఇద్దరు మృతి, ఐదు మందికి తీవ్ర గాయాలు

**రైల్వే కోడూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మండల పరిధిలోని స్థానిక అనంతరాజుపేట గ్రామం వద్ద జాతీయ రహదారి 716 పై సోమవారం ఉదయం ఆటో లారీ ఢీకొని ఘోర



రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నందలూరు మండలం అరవపల్లి గ్రామానికి చెందిన సుహెల్ ఖాన్ (16), జహ్రాబి (60) అక్కడికక్కడే మృతి చెందగా, ఐదు మందికి తీవ్ర గాయాలు పాలయ్యారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారు అంతా కూడా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం వీరిలో ఇద్దరు మృతి చెందడం ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు హుటాహుటిన తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్ ద్వారా రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరిగింది. అనంతరం మృతదేహాలను రైల్వేకోడూరు ప్రభుత్వ ఆస్పత్రి శవపరీక్షల నిమిత్తం తరలించామని, కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నవీన్ బాబు తెలిపారు.

## లాలా చెరువు సెంటర్‌లో సూర్య నమస్కారాల పార్కు ప్రారంభం

**ప్రజల ఆరోగ్యం, నగరాభివృద్ధికి అధిక ప్రాధాన్యత...సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** ఆరోగ్యానికి మంచిన ఆస్తి మరొకటి లేదని, ప్రజల ఆరోగ్యానికి, నగరాభివృద్ధికి తాము, తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)





పేర్కొన్నారు. స్థానిక 50వ డివిజన్ లాలా చెరువు సెంటర్‌లో నగర పాలక సంస్థ సాధారణ నిధులు రూ. 48 లక్షలతో ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాల పార్కును సోమవారం సాయంత్రం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తు న్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనుల చేయడం జరగుతోందన్నారు. అభివృద్ధి పనులతో పాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. సూర్య నమస్కారాల పార్కులో ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు అలాగే యోగా నేర్చుకునేలా కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదన్నారు. ప్రజల సంక్షేమం... ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా అండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్కులో ఇంకేమైనా ఏర్పాటు చేయాల్సి ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని, అలాగే పార్కును పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణ చర్యలు గురించి వివరించిన జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు

**దేవనకొండ ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** మండలపరిధిలోని తేర్నెకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఈదులదేవరబండ గ్రామంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా



నోడల్ అధికారి డాక్టర్.రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ వడ దెబ్బ నివారణ చర్యల గురించి తెలియచేస్తూ ప్రజల ఉదయం 11 గంటలలోపు తమ పనులు ముగించుకొని నీడగల ప్రదేశాలలో ఉండాలని , తప్పని సరిగా బయట ఎండలో వెళ్ళివలసినచో గొడుగు, టోపీ, లేదా తలపై టవల్ పెట్టుకుని మరియు కాళ్ళకు చెప్పులు ధరించి వెళ్లాలని, వెంట నీళ్ల బాటిల్ తీసుకుని గంట గంటకు నీళ్ళు త్రాగాలని లేనిచో శరీరం లోని నీరు మరియు లవణాలు చెమట రూపంలో ఆవిరి అయిపోయి శరీరం నీరసం తో వడబ్బకు గురవుతారని తెలిపారు. వడదెబ్బకు గురియైన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి మార్చాలని మరియు చల్లని గాలి తగిలేటట్లు చూడలని ,దుస్తులు వదులు చేసి , చల్లని నీటిలో ముంచిన బట్టతో తరచుగా శరీరం తుడవాలని , ఓ.ఆర్.యస్ ద్రావణం లేదా చిటికెడు ఉప్పు ,చక్కర కలిపిన నీటిని / మజ్జిగ త్రాగించాలని , వీలైనంత త్వరగా వడదెబ్బకు గురియైన వ్యక్తిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లి వైద్య సహాయం అందించే ఏర్పాటు చేయాలని తెలిపారు.ఓ.ఆర్.యస్ పాకెట్లు అన్ని సచివాలయాలు , హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ ,ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఒక వేళ వడ దెబ్బ లక్షణాలు ఉన్నట్లైతే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లి చికిత్స అందునట్లు చూడాలని వారు తెలిపారు.ముఖ్యంగా చిన్నారులు,గర్భిణీ స్త్రీలు , భాలింతలు మరియు వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.వెంకటేశ్వర్లు , సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి , ఆరోగ్య కార్యకర్త సుంకన్న , ఆశా కార్యకర్త, మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మే 15 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలి

**పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** మే 15 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు..పూర్తిగా పొగాకు పంటను %మీఖఎ% 15





తేదీ లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. %బాజూరా% (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఓర్వకల్లు లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని %టూ× జశీఎజూఖఅఎ% ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని %×ుజ, టూ×, ఎూ, ాశ్రీశ్రీఖుఅఎవ, ఐవఎఖుఅ ఎశీఖుఎశీ, ూు, ూూ హ్ఎ%, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారుసమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

# రైతులకు నాణ్యమైన విద్యుత్ ను 24 గంటలు అందించాలి

**కొత్తగా ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయాలి...విద్యుత్ శాఖ మంత్రి తో భేటీ అయిన ఎమ్మెల్యే బత్తుల**

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 28సూర్య న్యూస్:** నియోజకవర్గంలో విద్యుత్ సంస్థలకే ఈరోజు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ వారిని తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి రాజానగరం నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ భేటీలో ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో గ్రామాల్లో విద్యుత్ హెచ్చు తగ్గులు వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యని అధిగమించడానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. రాజానగరం మండలంలో కలవచర్ల వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలతో పాటు 11/13 కేవీ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా రాజానగరం మండలంలో నన్నయ్య





యూనివర్సిటీ పరిధిలో 11/33 కెవి సబ్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని ,అలాగే ముక్కినాడ గ్రామంలో 11/33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు కొత్తగా రైతులకు విద్యుత్ కనెక్షన్ లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.అలాగే రాజానగరం నియోజకవర్గంలో మూడు మండలాలు రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో ప్రస్తుతం ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలులో కొన్ని పాడైపోయిన విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉన్నాయని ప్రస్తుతం పెరుగుతున్న జనాభా అవసరాల దృష్ట్యా మరికొన్ని కొత్త స్తంభాలు , కొత్త విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయాలని, అలాగే నియోజకవర్గంలొ వీధి లైట్లు అధ్వానంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు వెంటనే విద్యుత్ శాఖ సీఎండీ తో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పనులన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

సూర్య

మంగళవారం 29 ఏప్రిల్, 2025

# విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలి

**కొడవలూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్** విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయాలను ఉపయోగించుకొనివిజ్ఞానాన్నిపెంపొందించుకోవాలని కొడవలూరు లైబ్రేరియన్ కే రాజేశ్వరి అన్నారు. ఆమె సోమవారం నాడు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యత ను ఆమె విద్యార్థులకు వివరించారు.



అనంతరం విద్యార్థులచే నీతి కథలు చదివించడం లాప్టాప్ లో కథలు చూపించడం జరిగింది. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండల్లో బయట తిరగకుండా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పొందాలని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు వెంకయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం కావడంతో అక్కడ ఉన్న నువ్వు అటువంటి విరాట్ కి ఈవో కిష్టప్ప ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం అతి పురాతన దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇప్పటివరకు ప్రతి సోమవారం విగ్రహానికి ఏదో అలంకరణ చేస్తూ అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది ఇక్కడ స్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్రం నుంచి భారీ ఎత్తున భక్తాదులు ప్రధాన అర్చకులు తెలియజేశారు.



# సోమిశెట్టి సరళ కు ఉగాది పురస్కారం

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన ప్రముఖ జానపద గాయకురాలు సోమిశెట్టి సరళ కు తిరుపతి సిటీ ఛాంబర్ వారు తమ 28వ వార్షికోత్సవం సందర్భంగా 2025 సం..కు గాను ఉగాది పురస్కారము కళారంగానికిగాను సోమిశెట్టి సరళ ఎన్నికైన విషయం తెలిసిందే 27వతేది. తిరుపతి తిరుమల దేవస్థానము వారి సౌజన్యం తో తిరుపతి పట్టణంలో ని మహతి ఆడిటోరియంలో జరిగినవేడుకల్లో సరళ ను తిరుపతి శాసనసభ్యుడు ఆరని శ్రీనువాసులు ఉగాది పురస్కారము తో ఘనంగా సన్మానించారు. సిటీ చాంబర్ చైర్మన్ ఆయుబ్ ఖాన్,మాజీ శాసనసభ్యులు ఏ. మోహన్, ఎం సుగుణ, తిరుపతి కార్పరేటర్ అన్నే అనిత..లు సమక్షంలో అవార్డ్ ప్రధానం జరిగినది. ఈ మేరకు సరళ తన హర్షం వ్యక్తం చేశారు.







# కిషోర్ వికాసంపై బాలికలకు అవగాహన కల్పించాలి :సిడిపిఓ పూర్ణిమ

**జగ్గంపేట ఏప్రిల్ 28సూర్య న్యూస్:** కిషోర్ వికాసం పై బాలికలకు అవగాహన కల్పించాలని జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పూర్ణిమ అన్నారు. కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శివ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు బాలికలకు కిషోర్ వికాసం పై అవగాహన కల్పించాలని అన్నారు.. ముఖ్యంగా అక్షయ తృతీయ పురస్కరించుకుని 18 సం. వయసు పూర్తికాని ఆడపిల్లలకు వివాహములు చేసేందుకు పెద్దలు ప్రయత్నిస్తుంటారని అటువంటి వివాహాలు జరగకుండా ఆపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యము, పోషకాహారము, సంరక్షణ, తదితర అంశములపై బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు గాను గ్రామస్థాయిలోకమిటీ ఉంటుందని. ఈ కమిటీ లో మహిళా పోలీసు కన్వీనర్ గాను అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు కమిటీగా ఉంటారని వారు గ్రామాలలో మే రెండవ తేదీ నాటికి సెలవుల్లో ఉన్న బాలికలను, బడి బయట ఉన్న బాలికలను జతపరిచి గ్రూపుఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం జగ్గంపేట ప్రాజెక్టు పరిధిలోని కిర్లంపూడి మండలం బూరుగుపూడి, జగ్గంపేట గ్రామాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# సూర్య వెలుగు కథనానికి స్పందన

### తాగునీటి ఫిల్టర్ బెడ్డు శుభ్రపరిచిన పంచాయతీ అధికారులు

**హొళగుంద ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ లో శుభ్రపరచాలని తెదేపా సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్ కోరగా ఆ వార్తను సూర్య వెలుగు తాగునీటి ఫిల్టర్ బెడ్డు శుభ్రపరచండని ప్రచురించడంతో ఎట్టకేలకు పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం సర్పంచ్ చలువాది రంగమ్మ మరియు తనయుడు చలవాది పంపాపతి పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు పంచాయతీ కార్మికులతో కలిసి ఫిల్టర్ బెడ్డు శుభ్రపరిచారు. దుర్వాసనతో ఉన్న ఫిల్టర్ బెడ్డు మొత్తం పాచితోపాటు పంచాయతీలో శుభ్రపరిచే కార్మికులతో శుభ్రపరచడంతో గ్రామస్తులు నేటి నుండి శుభ్రమైన తాగునీరు సరఫరా చేయబడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే స్థానిక తెదేపా సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేశ సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వాటర్ మెన్లు గోపాల్, రమేష్, అరుణ్,ఎల్లప్ప, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




తాగునీటి ఫిల్టర్ బెడ్‌ను శుభ్రపరచండి

# మత్స్యకారుల అభివృద్ధి సీఎం చంద్రబాబు లక్ష్యం: కోవూరు ఎమ్మెల్యే

**ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా గంగ పుత్రులకు యిచ్చిన మాట తప్పని సి ఎం**


**మత్స్యకారుల ఖాతాలలో 20 వేల రూపాయలు వేట విరామ భృతి జమ**

**అభివృద్ధిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం చంద్రబాబుకే సాధ్యం:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**విడవలూరు ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** నాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు మత్స్యకారుల సంక్షేమానికి పాటు పడుతున్నది తెలుగుదేశం పార్టీయేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెం గ్రామంలో ఆమె "మత్స్యకార సేవలో" వేట విరామ భృతిని పంపిణీ చేశారు. పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి స్థానిక మత్స్యకారులు ఘనస్వాగతం పలికి నారు. ఆమె స్థానిక వెంకయ్య స్వామీ ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. దారి పొడుగూతా పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకుంటూ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. భారీ గజమాల మరియు విన్నూత్నంగా మత్స్య మాలతో మత్స్యకార నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.




**మత్స్యకారుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం:-** ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మత్స్య కారుల సంక్షేమ చంద్రబాబు లక్ష్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 20 వేల రూపాయల వేట నిషేధ భృతిని గంగపుత్రుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కోవూరు నియోజకవర్గ మత్స్యకారుల తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా ఓ వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలు అమలు చేయగల సామర్థం చంద్రబాబు నాయుడు కే వుందన్నారు. మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఫిషరీస్ అధికారులు చొరవ తీసుకొని మత్స్యకారుల సంక్షేమం కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. స్థానిక సర్పంచ్ చేసిన వినతి పై స్పందిస్తూ మత్స్య సంపదను సకాలంలో మార్కెట్ కు తరలించుకునేందుకు వీలుగా సముద్రం వరకు సిమెంట్ రోడ్డు వేస్తానని హామీ యిచ్చారు. గతంలో కోవూరు నియోజకవర్గంలో 3 వేల 28 మందికి 3 కోట్ల 2 లక్షల 80 వేల రూపాయలు యిస్తే %ొ%కూటమి ప్రభుత్వం వచ్చాక 3 వేల 102 మంది గంగపుత్రులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయలు వేట విరామ భృతిగా ఇవ్వడం తమ ప్రభుత్వ ఘనతగా కొనియాడారు. అనంతరం అధికారుల సమక్షంలో మత్స్యకార నాయకులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయల విలువ చేసే చెక్కు అందించారు.







**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి:** స్థానిక నాయకులు అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటు పడాలని హితోపదేశం చేశారు. వితంతు పెన్షన్ నమోదులో సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి నెల 1 వ తేదీన క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అక్క చెల్లమ్మలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని నాయకులు, అధికారులను కోరారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక సదుపాయాలతో తల్లికి వందనం పథకం అందించేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి జాడే లేని ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గుంతల రహిత రోడ్లు, గ్రామాలలో జరుగుతున్న నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. కోవూరు నియోజకవర్గంలో 22 వేల వరకు నిరక్షరాస్యులు వున్నారని సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకార నాయకులు నాయకులతో పాటు ఫిషరీస్ జెడి నాగేశ్వరరావు, బుచ్చి ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మెన్లు మోర్ల సుప్రజ, నస్రీన్ ఖాన్, ఊటుకూరు పెద్దపాళెం గ్రామ సర్పంచ్ మేకల ప్రసన్న, ఎంపీపీ శేషమ్మ, జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పెన్నాడెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,ఇందుకూరుపేట మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి,టిడిపి మండల నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి , సత్యవోలు,సత్యం రెడ్డి, కోవూరు టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి

# ఆలయం లో అభిషేకాలు

**కొవ్వూరు/దేవరపల్లి ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో



వైశాఖమాసం సోమవారం సందర్భంగా ఆలయం వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించినారు మరియు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సుజాత దంపతులు పైడిపాళ్ళ గోత్రం పేరు మీద ఆలయ అర్చకులు వై. సుజనా శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చన, విశేష పూజలు నిర్వహించారు మరియు ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించినారు మరియు ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ భగవంతుడు ముప్పిడి వెంకటేశ్వరరావు కి ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకున్నారు మరియు ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్రనాథ్ ఛటర్జీ, కూచిపూడి సతీష్ రజిని దంపతులు, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, మొక్కపాటి శ్రీనివాసరావు, మేడికొండ కృష్ణారావు, ఆచంట శ్రీ రామకృష్ణ, కొంపెల్లి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

### యంగ్ టైగర్స్ జట్టుపై విజయం సాధించిన

# పాత్రికేయుల జట్టు

**పామిడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** పట్టణంలో గత కొద్ది రోజుల నుండి గుమ్మనూరు జై రామ్ సమ్మర్ కూల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న సంగతి అందరికీ తెలిసినది అందులో



భాగంగానే సోమవారం పామిడి పట్టణానికి చెందిన యంగ్ టైగర్స్ జట్టు పామిడి పాత్రికేయులు జట్టు పోటీ పడగా అందులో ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న పాత్రికేయులు జట్టు 10 ఓవర్లలో 97 రన్నులు సాధించింది తర్వాత పామిడి టైగర్ జట్టు 10 ఓవర్లలో కేవలం 59 పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అప్పటికి పాత్రికేయులు జట్టు విజయం సాధించింది అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ బంగాలలో కూడా ముందుండి అందరి కోసం పనిచేసే అన్ని రంగాలలో ఉద్దేశంతోనే రెండోసారి విజయం సాధించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల జట్టు సభ్యులు కత్రిమల సుబ్బు,రౌతుల నాగరాజు, గద్దల మల్లికార్జున, రాచపల్లి శీనా, శివ ప్రసాద్, బీమా చౌదరి,సూరి, బాలాజీ,రామ్మోహన్ రెడ్డి, నరేష్, జట్టుసభ్యులు పాల్గొన్నారు

# ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

### సిపిఐ నాయకులు డిమాండ్

**పామిడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణం లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో పామిడి ఆర్టీసీ బస్టాండ్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం దగ్గర సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ పామిడి పట్టణంలో వేలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారు ఇంటి పట్టాలు ఇప్పించాలని తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి వినతి పత్రం సమర్పించారు ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకటిన్నర సెంటు ఇల్లు ఇచ్చామని చెప్పి కొంతమందికి ఇల్లు కేటాయించకపోయినా గత ప్రభుత్వమే రుణాలు తీసుకుంది మీరు అప్పులు కట్టాలని అధికారులు చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఎందుకంటే నిరుపేదలు ఇల్లు లేక నెలకు నెలకు వేళ్ళ వేలలో






ఇంతే బాడుగలు కడుతూ ఆర్థిక వ్యవస్థ మధ్యతరగతి కుటుంబాల్లో ఎలా బ్రతకాలి దిక్కుతోచని పరిస్థితుల్లో ఇంటి యాజమాన్యం వారు కూడా బాడుగుల ఇవ్వకుంటే అలాంటి వారిని వదలమని చెప్తున్నారు దిక్కుతోచని పరిస్థితుల్లో మధ్యతర కుటుంబాల జీవిస్తున్నారా అలాంటి వారికి ప్రతి ఒక్కరికి సొంత గూడ ఉంటే ఎలాగూ ఒకలాగా బ్రతుకుతారు. అన్నటికి ఒకటే సమాధానం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారం ఏర్పడి పది నెలలైనా ఏ ఒక్క పథకం కూడా అమలు కాకుండా ఉండటం చాలా విడ్డూరంగా ఉంది ఎందుకంటే గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చెప్పిన వాగ్దానాలు నెరవేర్చకపోతేనే వైయస్సార్ పార్టీని ఇంటికి సాగనంపారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అన్ని రకాల ఆలోచనలు చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఆధార్ కార్డు తో చేసుకుని లేని వారికి మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, రహీం, దస్తగిరి, శ్రీనాథ్ చౌదరి, ఓంకార్,నాగరాజు, షారన్ బి ,పామిడి పట్టణ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని

# రిలే నిరాహార దీక్షలు




**హిందూపురం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 25.న ఎండి కి ఇచ్చిన మెమరాండంలోని అన్ని అంశాలను పరిష్కరించాలని మూడు పర్యాయాలు ధర్నా కార్యక్రమం నిర్వహించినప్పటికీ కూడా ఎండి నుంచి ఏమాత్రం చలనం లేకపోవడంతో నాలుగో విడత రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినందున హిందూపురం డిపో నందు మొదటి రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డిపో సెక్రెటరీ సి. వెంకటేసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ సెక్రెటరీ ఎం.చెన్నారెడ్డి, దీక్షా శిబిరం పర్యవేక్షకులుగా రీజినల్ సెక్రెటరీ టి .షబ్బీర్ పాల్గొన్నారు. సోమవారం నిరాహార దీక్షలో మహిళా కండక్టర్లు బి .నాగలక్ష్మి ,డీ.కే సువర్ణమ్మ ,ఎం .పద్మావతి, సి. సరస్వతి ,సి. అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్టీసీ ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ తో బాధపడుతున్న నారాయణమ్మ కి

# నిత్యవసర సరుకులు పంపిణీ

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** నియోజవర్గం లోని ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఒంటరి మహిళ నారాయణమ్మ కి గత సంవత్సరం




నుంచి క్యాన్సర్ తో బాధపడుతూ కర్నూల్లో చికిత్స తీసుకుంటూ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి బాగాలేదని మిత్రుల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే గార్లదిన్నె మండలానికి చెందిన హేమలత, శ్రీలత వెంటనే స్పందించి 20 కేజీలు బియ్యం ఒక నెల సరిపడే సరుకులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో హేమలత మాట్లాడుతూ ఈరోజు నారాయణమ్మ పరిస్థితి చూసి చాలా బాధగా అనిపించింది సమాజానికి శ్రేయస్ కోసం నా వంతుగా మా మిత్రులు శ్రీలత, సహకారంతో మా వంతుగా సరుకులు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు శ్రీలత మాట్లాడుతూ నారాయణమ్మ పరిస్థితి చాలా బాధ కలిగించింది ఇంకా ఎవరైనా దాతలు దయ చూపి నారాయణమ్మకు సహకారాలు అందించాలని కోరారు భవిష్యత్తులో నారాయణమ్మకి అన్ని విధాలుగా మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో హేమలత, శ్రీలత, ఆకుతోటపల్లి వెంకటేష్, కన్నా వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### రజిని ట్రస్టు & రక్త బంధం ఆధ్వర్యంలో

# అభాగ్యలకు అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణం లో ని రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత ధర్మవరం16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్ సహకారం తో ధర్మవరం





రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, మాట్లాడుతూ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 93915 53146. 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తాతయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, కన్నా వెంకటేష్, తాతయ్య, తదితరులు పాల్గొని దాత కేతా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా శిరివరం విద్యార్థిని కి సన్మానం

**హిందూపూరం ఏప్రిల్ 28సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోనిలేపాక్షి మండలం శిరివరంగ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని రక్షత కు సోమవారం



లేపాక్షి తహసీల్దార్ సౌజన్య లక్ష్మి ఘనంగా సన్మానం గవించారు. లేపాక్షి మండలంలోని శిరివరం ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 591 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిందని ఈ అమ్మాయిని కార్యలయం లో ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి మండల స్థాయి అధికారులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నరసింహామూర్తి, మండల విద్యాధికారి నాగరాజు నాయక్,మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ఇంటి ఆడబిడ్డల విద్యా బాధ్యతలు చేపట్టిన మణికర్ణిక యువజన సంఘం

### విద్యాంజలి కార్యక్రమానికి 80,000 చెక్ ను అందించిన మెడిది సుబ్బయ్య ట్రస్ట్

### నేడు అమ్మాయి చదివితే భవిష్యత్తులో తన కుటుంబం అంతా చదువుతుంది

**జగ్గంపేట ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** మణికర్ణిక యువజన సంఘం వారు విద్యాంజలి అనే కార్యక్రమం ద్వారాపేద ఇంటి ఆడబిడ్డలను చదివించడమే లక్ష్యం అని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన పేద విద్యారనీలకు విద్యను అందింస్తూన్నాము అని అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష అన్నారు. దానిలో భాగంగానే విద్యార్థినీల ఇంటికి వెళ్ళి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ఎంపిక చెయ్యడం జరిగిందని విద్యాంజలి కార్యక్రమం లో 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి బాగా చదవుకోవాలనే కోరిక ఉన్న కానీ తండ్రి లేని కారణంగా ఆర్థిక పరిస్థితిని ఇంటర్ విద్యకోసం సతమతం అవుతున్న 2 అమ్మాయి బూరుగుపూడికి గ్రామానికి చెందిన టప సంజన,నీలాద్రి రావు పేట సోదగిరి కీర్తన మరియు ఒక కంటి చూపుతో కష్టపడిచదివి 529 మార్కులు సాధించిన.... .రాగంపేటకు చెందిన డోళ్ళ హెప్సిబా తండ్రి అనారోగ్యం కారణంగా తొడబుట్టువలతో ఇళ్ళు గడవడమే కష్టము అనుకున్న పరిస్థితుల్లో చదువుపై ఉన్న ఇష్టాన్ని కోరికను చంపుకొని మానెయ్యాల్లి అనుకున్న పరిస్థితుల్లో ఉన్న ఒక ఆడబిడ్డ




మొత్తం 3 ఆడబిడ్డలకి మన మణికర్ణిక టీం తీసుకొని పూర్తి విద్యా బాధ్యతలను చేపట్టడం జరిగింది...3 అమ్మాయిల చదువుకి ఆర్థికంగా పూర్తి విద్యా బాధ్యతలను మెడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు మెడిది రావు 80,000 రూపాయల చెక్ ను మణికర్ణిక యువజన సంఘానికి అందించడం జరిగింది, అమ్మాయిల ముగ్గరిని జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద కళాశాలలో జాయిన్ చేసి ఫీజు కట్టడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మెడిది సుబ్బయ్య ట్రస్ట్ సభ్యులు సుజాత,రామ్,అంజనీ కుమారి,రోజా,టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీను,మణికంఠ,రమణి చిన్ని,వంశీ,వీరబాబు,పీలా మణికంఠ మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్మపురం లో ప్రజల సమస్యల పైన వార్డు పర్యటన




**హిందూపురం ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాల కృష్ణ ఆదేశాల మేరకు హిందూ పురం పట్టణంలో ధర్మపురం ఏరియాలో సోమవారం వార్డు పర్యటనలో భాగంగా రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైట్ లు, నీటి సమస్యల పైన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వార్డులో పర్యటించారు. ధర్మపురం రోడ్డు లో వీధి దీపాల స్తంభాలకు క్రొత్త గా వైర్ వేపించి, క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు చేఇంచారు. క్రొత్త రోడ్లు మరియు కాలువలు త్వరలోనే త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏం.ఈ. మోహన్, ఇంచార్జ్ డి.ఈ.ఈ. ఆనందరాజు, ఏ.ఈ. జనార్ధన్, టీడీపీ నాయకులు మోద శివ, తిరుపతయ్య, అశ్వర్థ నారాయణ, షబ్బీర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చిప్పగిరి లక్ష్మీనారాయణ మృతి పట్ల ప్రగాఢ

# సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు రూరల్ ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ దళిత నాయకుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ ను





దుండగులు వేటకొడవళ్లతో హతమార్చటం పట్ల ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి సోమవారం చిప్పగిరి లోని లక్ష్మీనారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మృతిచెందిన లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చిప్పగిరి లక్ష్మీనారాయణ దళిత నాయకుడిగా మరియు దళితుల ఆశాజ్యోతిగా దళితుల సమస్యల పట్ల పోరాటం చేసే ఓ ఉద్యమకారుడిగా ఉండే వారిని అలాంటి వారిని అతికిరాతకంగా హత్య చేయటం సభ్య సమాజానికి సిగ్గుచేటని అలాంటి వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిన్నహేట ఆటో మల్లికార్జున, మొలగవల్లి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ డి టి. సేవలు కొనసాగించుటకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ

# అనుమతులను పునరుద్ధరించాలి

గ్రీవెన్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కి వినతి పత్రం




**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు కొనసాగించాలని ఆర్డీవో కి సిఐటి యు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జేవి.రమణ. కో కన్వీనర్స్ టి.అయుబ్ ఖాన్ ఎల్.ఆదినారాయణ. మాట్లాడుతూ. ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ. అనుమతులను కొనసాగించాలనికరువు ప్రాంతమైన రాయలసీమలో ఆర్డిటి సంస్థ వారు అనేకమంది పేదలు. బడుగుబలహీనవర్గ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకోసం. మనజిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రులను ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజుతో వైద్యం చేస్తున్నారనిఎస్సీ, ఎస్టీ, లతోపాటు. దిగువ తరగతినఉన్న అనేకపేదలకు గృహాలు ఏర్పాటు చేస్తున్నారని కార్పొరేట్ కాలేజీల్లో విద్యను కొనలేని చాలామంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్పాన్సర్షిప్ చేస్తూ పేదవిద్యార్థులను ప్రవేట్ కాలేజీలలో చదివిస్తున్నారని. ఇన్ని విధాలుగా సేవలను అందిస్తున్న ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు నిలిపివేయడం చాలా బాధాకరమైన విషయమని. అనేక మంది పేదల కోసం కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి ఎఫ్ సి ఆర్ ఏ కి అనుమతులు కొనసాగించాలని సిఐటియు గా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆర్ డి ఓ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.నాగవేణి, ఐ.లక్ష్మీదేవి, వరలక్ష్మి, సన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ కార్యనిర్వాహక సభ్యులుగా

# నియమితులైన జెల్లీ గోపి యాదవ్

**శింగనమల ఏప్రిల్ 28సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులైన అనంతపురం జిల్లా శి%శీ%గనమల నియోజవర్గం శి%శీ%గనమల మండలం కేంద్రానికి చెందిన జెల్లీ గోపి యాదవ్ వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులైన సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి గారికి, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ గారికి శి%శీ%గనమల నియోజకవర్గం వైసీపీ ముఖ్య నాయకులకు, మరియు నాయకులు కార్యకర్తలు అందరికీ



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి, అనంతపురం జిల్లా మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ కి నియోజవర్గం సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, శి%శీ%గనమల తరిమెల వంశి గోకుల్ రెడ్డి వారందరికీ జెల్లీ గోపి యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

### మానవత ఆధ్వర్యం లో....

# సర్టిఫికెట్ అండ్ మెమెంటో పంపిణీ

**తాళ్లపూడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** నాడు ఇటీవల విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో స్కూల్ 1%ర్% ర్యాంకు సాధించిన 13 మంది విద్యార్థులకు మానవత ఆధ్వర్యంలో సర్టిఫికెట్, మెమొంటో, 2 వేల రూపాయల నగదు అందజేయడమైనదని మానవత సేవా సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ తరపున 13 వేలు అందివ్వగా సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ మరొక 13 వేల రూపాయల కలిపి ఒక్కొక్క విద్యార్థికి 2 వేల రూపాయల చొప్పున నగదు అందజేశారు ఈ సందర్భంగా మానవత సేవ సంస్థ విద్య, మరియు వైద్యం కొరకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశించారు గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థితిలో నిలిచి తమ ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పేద




విద్యార్థులకు అవసరాలు ఉండి విద్యకు అవరోధాలు ఏర్పడిన యెడల తనను సంప్రదిస్తే అవసరమగు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు సంస్థ గౌరవ డైరెక్టర్ గోకవరపు బాబులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు తాళ్ళపూడి మండల విద్యాశాఖ అధికారి నెహ్రూజీ మాట్లాడుతూ సంస్థ ద్వారా విద్యార్థులను ప్రోత్సాహిస్తూ, విద్య, వైద్యానికి సహాయసహకారాలు అందిస్తున్న మానవతకు కృతజ్ఞతలు తెలుపుతూ, సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్న టీమ్ ని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ బాధ్యులు, సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, దాతలు, తల్లిదండ్రులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 29 ఏప్రిల్, 2025

## ఎండాకాలం సెలవులు ను అంగన్వాడి సెంటర్లకు రాష్ట్ర ప్రభుత్వం

# సెలవులు ప్రకటించాలి



**పామిడి ఏప్రిల్ 28 సూర్య న్యూస్** రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను అంగన్వాడి సెంటర్లలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకమును, కు ఐసిడిఎస్ కేంద్రాలలో కార్యకర్తలు, మరియు సహాయకులు,, ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సందర్భంలో 40 డిగ్రీలు, నుండి 43 డిగ్రీల వరకు విపరీతమైన వేడి గాలులు వీచే చిన్నపిల్లలకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల, చిన్నపిల్లల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ పాఠశాలలో ఏ విధంగా వేసవి సెలవులు ఇచ్చారో ఆ విధంగా అంగన్వాడి కేంద్రాల కు కూడా వేసి ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ నాయక్ కొరుతున్నారు.

## ఆర్డిటి సేవలు యధావిధిగా

# కొనసాగించాలి

**పేదలకు న్యాయం జరగాలి:పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

**ధర్మవరం ఏప్రిల్ 28 సూర్య న్యూస్** పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పిఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్ధించేందుకు చర్యలు చేపట్టాలి అని తెలిపారు. అనంతపురం జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా బలహీన వర్గాలు, దళిత, గిరిజనులకు ఆర్డిటి కట్టించిన ఇళ్లు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు లక్ష వరకు ఇంటి నిర్మాణాలను చేశారు. అవి కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం పెద్దఎత్తున కృషి చేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్సు ద్వారా గ్రామీణ క్రీడాకారులను తీర్చిదిద్దే కార్యక్రమాలు ముమ్మరంగా నడుస్తూ వస్తున్నాయి. వేల మంది విద్యార్థులు ఆర్డిటి సమస్య ద్వారా విద్యను అభ్యసిస్తున్నారు, వైద్యపరంగంలోనూ విశిష్టమైన సేవలను అందిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్ ప్రాంతాల్లో మూడు ఆసుపత్రులున్నాయి. 532 పడకలతో ఈ ఆస్పత్రుల ద్వారా సేవలను అందిస్తున్నారు. ఇవి కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో క్లినిక్కు, మొబైల్ క్లినిక్లు నడుస్తున్నాయి. ఇంత పెద్దఎత్తున సేవలందిస్తున్న ఈ సంస్థపై బిజెపి ప్రభుత్వం వేటు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్ధించేందుకు చర్యలు తీసుకోవాలి కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి,ఆర్డిటి సంస్థకు విదేశాల నుండి అందే ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు నాయకులు గణేష్, మహేంద్ర దినేష్, తదితరులు పాల్గొన్నారు.



# మెరిసిన పేద విద్యార్థి కుసుమం

**ఏకలవ్య ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో భూక్యా అక్షిత్ కుమార్ ఎంపిక.**

**నల్లచెరువు, ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** మండలంలో బ్రిలియంట్ స్కూల్ నందు ఓన్లీ స్కూల్ ఫీజు తోనే కోచింగ్ ఫీజు లేకుండా వివిధ రకాల ప్రవేశ పరీక్షల పాఠశాలలకు కోచింగ్ ఇస్తూ, నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే వంటి ప్రవేశ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులను బయటకు తీస్తూ వారికి 100 ఎగ్జాములు నిర్వహించి, ఏకలవ్య ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో సీటును సాధించాడు. తల్లిదండ్రులు మరియు విద్యార్థి మాట్లాడుతూ మా ఉపాధ్యాయులైనటు వంటి శ్రీనివాసులు కార్తీక్ యొక్క కృషితో ఇంత మంచి మార్కులు సాధించానని ఎప్పుడు కూడా మమ్మల్ని ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు మాకు తెలియనటువంటి వాటిలో మ్యాస్ లో అద్భుతమైనటువంటి టెక్నిక్స్ నేర్పిస్తూ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటటువంటి ఫార్ములా ను తీసుకొస్తూ ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీ వంటి ఐఐటి నీటి వాటికి ఫౌండేషన్ కూడా వేస్తున్నారని విద్యార్థి తల్లిదండ్రులు తెలియజేశారు.




## గతములో ఏర్పాటు చేసిన ఉద్యోగ భద్రత

# సర్క్యులర్‌ను అమలు చేయాలి

**నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్**

**కదిరి టౌన్, ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం కదిరి డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ అధ్వర్యం లో రిలేదీక్షలు



ప్రారంభము అయినాయి. ఈ కార్యక్రమం ను రీజినల్ ఉపాధ్యక్షుడు కడపల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించినారు. ఉద్యోగులు కొరకు గతములో ఏర్పాటు చేసిన ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను అమలు చేసి, ఆర్టీసీ ఉద్యోగులు సంఘములో గౌరవంగా బ్రతికేందుకు సహకరించాలని కోరారు. పదోన్నతులు ఇవ్వాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, వైద్య సౌకర్యం మెరుగు పరచాలని, మహిళ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేసినారు. మంగళవారం కూడ రిలే దీక్షలు నిర్వహిస్తామని డిపో కార్యదర్శి బైరిశెట్టి తెలిపారు. ఈ దీక్షలలో మహిళా రీజినల్ నాయకురాలు వహీదా బేగం, కండక్టర్లు మాధవీ దేవి, నాగరాజు, మనోహర్, డ్రైవర్లు ఈశ్వర్ రెడ్డి, అయూబ్ ఖాన్, నూర్ మొహమ్మద్, నజ్రూల్లా సాహెబ్, వేమనారాయణ, సుధాకర్,సోమశేఖర్ కూర్చున్నారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు, శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి,విశ్వనాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అమరావతి సభను జయప్రదం చేద్దాం

**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్28 సూర్య న్యూస్** మే 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగనున్న అమరావతి నిర్మాణ శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్నారు ఈ సభను జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం అమ్మని కళాశాలలో ఎమ్మెల్యే తాతయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. మే 2వ తేదీన జరగనున్న కార్యక్రమానికి తమవంతుగా పట్టణ మరియు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేట్లు చూడాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీల పథకాలు

# అమలు చేయాలి

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంను ముట్టడి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమందితో ఎర్రజెండాలు చేత పట్టుకొని శ్రామిక భవన్ నుండి పూల మార్కెట్ వయా అంబేద్కర్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ ప్రదర్శనతో వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ఎం ఇమ్మానియేలు, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావులకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కనకయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఊదరగొట్టి ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోవడం దారుణమన్నారు. కనీసం 6 గ్యారంటీ లైన అమలు చేస్తారని ప్రజలు కొండంత ఆశతో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఒక్క సంక్షేమ పథకం కూడా అమలుకు నోచుకోక పోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేక జ్వాలలు వినిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలకు ఫ్రీ బస్సు అమలవుతుంది కానీ ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీలు అరకొరగా వస్తున్నాయని ఆరోపించారు. ఆత్మీయ భరోసా పేరుతో రూ.12,500 ఇస్తామని అలాగే మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామని చెప్పిన హామీలన్నీ అటకెక్కించారని ఎద్దేవా చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల, ఒంటరి మహిళల పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి వాటి ఆచూకే లేదని ఆరోపించారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.







**పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తహశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం...** మణుగూరు మండల వ్యాప్తంగా వందలాది మంది పేదలు ఇళ్ల స్థలాలు లేక నరకయాదన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు ఇంటి స్థలాలు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దెలు కట్టలేక ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఇప్పటికే ప్రభుత్వ భూములను బడా బాబులు కబ్జాలు చేసి ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ కోట్ల రూపాయల దండుకుంటున్నారని, అటువైపుగా రెవిన్యూ అధికారులు చూడకపోవడం దారుణమని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులు అరాకొరగా ప్రభుత్వ భూములను గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, దామల్ల లెనిన్ బాబు, పిట్టల నాగమణి, ఉప్పతల నరసింహారావు, కోండ్రు గౌరి, ములకల ఉత్తమ్, గుండి భీమయ్య, పల్లపు నాగేశ్వరరావు, టేకుల సత్యవతి, కుంజా రాజా, కుంజా నరసింహారావు, గుండి రమేష్, గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరి లక్ష్మీనారాయణ మృతి...

# చాలా బాధాకరం - ఎస్‌డిపిఐ

**హొళగుంద ఏప్రిల్ 28 సూర్య న్యూస్:** ఎమ్మార్పీఎస్ నాయకుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ మృతి ఆలూరు నియోజకవర్గంలో చాలా బాధాకరమైన విషయమని ఎస్ జి పి ఐ నాయకులు




అన్నారు. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కే.సలాం మా ట్లాడుతూ ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎమ్మార్పీస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ హత్యకు గురి కావడం చాలా బాధాకరమని,దీనిని ఎస్ డి పి ఐ తీవ్రంగా ఖండిస్తుం దన్నారు. ప్రశాంతంగా ఉన్నటువంటి ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యతో ఒక్కసారిగా ఉలిక్కి పడే విధంగా ఇలా హత్య చేయటం చాలా బాధాకరమని ఈ హత్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దోషులైన వారిని వెంటనే శిక్షించాలని అలాగే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఫ్యాక్షన్ కు పాల్పడుతున్నటువంటి వారిపై నిఘా ఉంచి ఇలాంటి సంఘటనలు పునారావృత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ అధ్యక్షులు,పార్టీ కార్యవర్గ సభ్యులు బి.ఫాజిల్, చికెన్ బక్షి,ఏం.రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలలో....

# సువర్ణాక్షరాలతో అమరావతి

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్28 సూర్య న్యూస్** భారత ప్రధానమంత్రి మోడీ పర్యటనను దిగ్విజయవంతం చేయాలనీ కోరుతూ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఏపీ స్టేట్ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు,నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్, క్లస్టర్ యూనిట్ ఇంచార్జిలు, కూటమి నేతలు, అధికారులతో నందిగామ పట్టణం కాకాని నగర్ లో సోమవారం ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో జగన్ రెడ్డి కక్షపూరితంగా అమరావతిని భ్రమరావతిగా సృష్టించి మూడు ముక్కలాటతో రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకున్నాడు. సంపద సృష్టించలేని జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. మే 2 వ తారీఖున భాతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన కళ్యాణ్ ,అమరావతి అభివృద్ధి పనులకు తిరిగి పునః ప్రారంభం చేయనున్నారు. ఇది చాలా సంతోషదాయకమైన వార్త యావత్ ఆంధ్ర ప్రజానీకం దేశ విదేశాలలో ఉన్న ఆంధ్రులు ఈ శుభ ఘడియ కోసం ఎదురు చూస్తున్నారు. నందిగామ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి అమరావతి వెళ్దాం అమరావతి అభివృద్ధి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.



# బిజెపి ఆధ్వర్యంలో మనకి బాత్ కార్యక్రమం

**కొవ్వూరు ఏప్రిల్ 28 సూర్య న్యూస్ :** గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం లోని, దేవరపల్లి మండలంలో ఉన్న యర్నగూడెం గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 83, పరిధిలో ఉన్న బిజెపి నాయకులు మందా జనార్దన్ నివాసంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం పార్టీ కార్యకర్తలకు మన్ కీ బాత్ కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేసి, వారి నుంచి స్థానిక ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం కోసం రాజమండ్రి ఎంపీ శ్రీమతి పురంధేశ్వరి దృష్టికి తీసుకెళతానని అని అన్నారు అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి విషయంలో ప్రపంచ దేశాల అధినేతలు ప్రజలు భారత్ దేశానికి ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు ప్రకటిస్తుంటే మనదేశంలోనే ప్రతిపక్ష పార్టీలన్ని దేశ రక్షణకు మరియు ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా



మాట్లాడుతుండడం చాలా బాధాకరం అని దేశం పైకి శత్రుదేశాలు దాడి చేస్తున్నప్పుడు రాజకీయాలను పక్కనపెట్టి దేశ రక్షణకు దేశ నాయకుడుకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుతో పాటు ప్రతిపక్ష నాయకులకు కూడా ఉండాలి అది మరిచి ప్రతిపక్ష నాయకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ అధినేత పైనే మీడియాలో తప్పుడుగా ప్రచారం చేయడం దేశద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన జాతీయ రాష్ట్ర నాయకులు దేశ రక్షణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాది అనడం దేశద్రోహం గానే ప్రజలు భావిస్తున్నారు దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ జాతీయ రాష్ట్ర నాయకుల ఆలోచన విధానాన్ని తప్పు పట్టాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో దేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు కోల రామకృష్ణ, నాయకులు మంద జనార్ధన్, బుట్టా శ్రీరామకృష్ణ, పుట్టా హరిప్రసాద్, అల్లంక సత్యనారాయణ, పోనంగి పవన్, కందుకూరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.